


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 266 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 2 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 266 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM MON 2 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

### చంద్రబాబు గారు... పేదలకు 'రేషన్' కష్టాలు ఎందుకు తెస్తున్నారు..?

# ఇదేనా మీ విజన్..?'

- సీఎం చంద్రబాబుపై జగన్ మరోసారి విమర్శలు... ఈసారి రేషన్ అంశంపై!
- ఇంటికే సేవలపై చంద్రబాబుకు కక్ష ఎందుకని జగన్ ప్రశ్న
- రేషన్ డోర్ డెలివరీ రద్దుతో పేదలకు మళ్లీ కష్టాలు తప్పవన్న జగన్
- 9,260 రేషన్ వాహనాల తొలగింపుపై తీవ్ర ఆగ్రహం
- దాదాపు 20 వేల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఉపాధికి గండి
- రేషన్ సిబ్బందిని స్మగ్లర్లు అనడం దారుణమన్న మాజీ సీఎం
- వాలంటీర్లతో పాటు 3 లక్షల మంది ఉద్యోగాలు తీశారని ఆరోపణ



**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ అధినేత జగన్ రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబుపై మరోసారి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రజలకు ఇంటికే అందుతున్న సేవలపై చంద్రబాబు కక్ష సాధిస్తున్నారని, ముఖ్యంగా రేషన్ డోర్ డెలివరీ విధానాన్ని రద్దు చేసి పేదలకు మళ్లీ కష్టాలు తెస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం అంటే మంచి మనసుతో ప్రజల అవస్థలు తీర్చాలి కానీ, వారిని కష్టపెట్టడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. గతంలో రేషన్ కోసం ప్రజలు పడిన ఇబ్బందులను గుర్తు చేస్తూ, తమ ప్రభుత్వం వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థలతో పాటు ఇంటివద్దకే నాణ్యమైన బియ్యాన్ని పారదర్శకంగా అందించిందని జగన్ తెలిపారు. ఎండనక, వాననక క్యూలైన్లలో నిలబడే దుస్థితిని, దోపిడీని అరికట్టామని అన్నారు. ఇప్పుడు ఆ విధానాన్ని రద్దు చేయడం ద్వారా పేదలను దోపిడీ చేయడానికి మళ్లీ ద్వారాలు తెరిచినట్టు కాదా? అని చంద్రబాబును ప్రశ్నించారు. "ప్రభుత్వ సేవల డోర్‌డెలివరీ విధానాన్ని సమాధి చేయడం విజన్ అవుతుందా?" అని నిలదీశారు. దేశం కొనియాడిన ఈ విధానాన్ని రద్దుచేసి ఏం సాధిస్తారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో ప్రవేశపెట్టిన 9,260 రేషన్ వాహనాలపై ఆధారపడ్డ దాదాపు 20 వేల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల పొట్టకొట్టడం అన్యాయమని జగన్ పేర్కొన్నారు. వారి కుటుంబాలను రోడ్డున పడేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వరదలు, విపత్తు సమయాల్లో కూడా సేవలందించిన ఈ వాహనాలను తొలగించడం సరైనదేనా అని నిలదీశారు. అంతేకాకుండా, ఈ సేవలందించిన వారిని స్మగ్లర్లుగా, మాఫియా ముఠా సభ్యులుగా చంద్రబాబు వ్యాఖ్యానించారని, ఆ వ్యాఖ్యలు

వివరాలు 2లో..



## తనది దేగకన్ను అన్న చంద్రబాబుకు పోలీసుల హింస కనిపించదా?

- తెనాలిలో ముగ్గురు యువకులను దారుణంగా హింసించారు
- పోలీసులపై చర్య తీసుకుంటే తన కక్షసాధింపులను ప్రశ్నిస్తారనే చంద్రబాబు భయం
- కూటమి పాలనలో ప్రజాస్వామ్యం లేదా? చట్టాలు వర్తించవా?
- ఈనెల 3న తెనాలికి వెళ్ళి బాధితులను వైయస్ జగన్ పరామర్శిస్తారు
- మాజీ మంత్రి అంబటి రాంబాబు వెల్లడి
- ప్రతినెలా పెన్షన్‌ల పంపిణీ పేరుతో చంద్రబాబు పిట్టలదొర వేషాలు
- లైవ్ డిటెక్టర్‌కు కూడా చిక్కకుండా అబద్దాలు చెప్పగల ఘనుడు చంద్రబాబు
- అవినీతి సమాజానికి అంకురార్పణ చేసిందే చంద్రబాబు
- లంచాల సొమ్ముతో సూట్‌కేసులు మోస్తున్న లోకేష్
- దుర్మార్గమైన ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకే ఈ నెల 4న 'వెన్నుపోటు దినం'
- మాజీ మంత్రి అంబటి రాంబాబు ధ్వజం

**పెన్ పవర్ డెస్క్:**తాజాగా కోనసీమ పర్యటన సందర్భంగా సీఎం చంద్రబా బు తనది దేగకన్ను, తప్పు చేసిన వారు తన నుంచి తప్పించుకోలేరంటూ పిట్టలదొరలా మాట్లాడారని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు మండిపడ్డారు. గుంటూరు క్యాంప్ కార్యాలయంలో

వివరాలు 2లో..

## వైసీపీ పైశాచికత్వం ఏమాత్రం తగ్గలేదు

### ఎక్స్ లో మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం



**పెన్ పవర్ డెస్క్:** ప్రజలు తిరస్కరించినా వైసీపీ తీరు మారలేదని, ఆ పార్టీ కార్యకర్తల పైశాచికత్వం తగ్గలేదని మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నంలో వైసీపీ కార్యకర్తల పిచ్చి చేష్టలకు సంబంధించిన వీడియోను ట్వీట్ చేస్తూ లోకేశ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఏపీ మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంట్లో జరిగిన శుభకార్యానికి వైసీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా జోగి రమేశ్ నివాసం

వివరాలు 2లో..

## ఆమెను విడుదల చేయకపోతే బెంగాల్ మరో ఉత్తర కొరియా అవుతుంది



- సోషల్ మీడియా పోస్ట్ కేసులో శర్మిష్ఠ పనోలీ అరెస్ట్
- ఇది అన్యాయమన్న బాలీవుడ్ నటి కంగనా రనౌత్
- పశ్చిమ బెంగాల్‌ను ఉత్తర కొరియాలా మార్చొద్దని హితవు
- మతపరమైన మనోభావాలు దెబ్బతీశారని శర్మిష్ఠపై కేసు

వివరాలు 2లో..

## మన 'బ్రహ్మోస్' క్షిపణికి పాక్ ప్రధాని గొప్ప ప్రచారకర్త అయ్యారు

- రక్షణ తయారీలో భారత్ ప్రపంచ శక్తిగా ఎదుగుతోందన్న అన్నామలై
- బ్రహ్మోస్ క్షిపణి గురించి పాక్ ప్రధాని రోజూ ప్రచారం చేస్తున్నారని చమత్కారం
- 'ఆపరేషన్ సింధూర్' తర్వాత బ్రహ్మోస్ కొనుగోలుకు 16 దేశాల ఆసక్తి
- 2024-25లో దేశ రక్షణ ఉత్పత్తి రూ.1.46 లక్షల కోట్లకు చేరిందని వెల్లడి
- ఆయుధాల కన్నా భారత నాగరికతా ఐక్యతే గొప్ప బలమని ఉద్ఘాటన

వివరాలు 2లో..



### డీజీపీకి లేఖ రాసిన టీటీడీ పాలకమండలి

## సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి

- టీటీడీ చర్యలకు వైసీపీ భంగం కలిగిస్తోందని ఆరోపణ
- డీజీపీకి బీజేపీ నేత, టీటీడీ సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి ఫిర్యాదు
- ఓటమి జీర్ణించుకోలేకే వైసీపీ కుట్ర చేస్తోందని విమర్శ
- గోశాలలో ఆవుల మృతిపై అసత్య ప్రచారం చేశారని ఆరోపణ
- తిరుమలలో అన్యమత ప్రార్థనలంటూ తప్పుడు వీడియోలు వైరల్ చేశారని వెల్లడి
- రాష్ట్ర ప్రభుత్వాన్ని, టీటీడీని అస్థిరపరిచే యత్నమని ఆరోపణ

వివరాలు 2లో..



## వరుసగా రెండో నెల కూడా రూ.2 లక్షల కోట్లకు పైగా జీఎస్టీ

- మే నెలలో రూ.2.01 లక్షల కోట్ల జీఎస్టీ వసూలు
- గతేడాది మేతో పోలిస్తే 16.4 శాతం వృద్ధి
- నికర జీఎస్టీ ఆదాయంలోనూ 20 శాతానికి పైగా పెరుగుదల
- దేశీయ వసూళ్లలో 13%, దిగుమతులపై 25.7% వృద్ధి
- 2024 ఆర్థిక సంవత్సరంలో 6.5% వృద్ధిరేటు సాధించిన భారత్




**పెన్ పవర్ డెస్క్:** దేశ వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు మరోసారి ఉత్సాహాన్నిచ్చాయి. మే నెలలో జీఎస్టీ ద్వారా ప్రభుత్వానికి రూ.2.01 లక్షల కోట్ల ఆదాయం సమకూరింది. గతేడాది ఇదే నెలలో వసూలైన రూ.1.72 లక్షల కోట్లతో పోలిస్తే ఇది 16.4 శాతం అధికం కావడం గమనార్హం.

వివరాలు 2లో..

## ప్రకృతి వనరులు కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకే మావోయిస్టులపై దాడులు



**పెన్ పవర్ డెస్క్:** ప్రజాస్వామ్య భారత దేశంలో ప్రజలందరికి జీవించే హక్కు ఉందని.. కానీ కేంద్రం ప్రభుత్వం అందుకు విరుద్ధంగా చర్యలు తీసుకుంటుందని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ విమర్శించారు. దేశంలో ఏ రకమైన హింసను కాంగ్రెస్ పార్టీ సమర్ధించదని స్పష్టం చేశారు. హైదరాబాద్?లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఇటీవల జరిగిన మావోయిస్టుల ఎన్ కౌంటర్లపై ఆదివారం (జూన్ 1) రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేష్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. దేశంలోని

వివరాలు 2లో..

## మావోయిస్టుల పేరుతో సాధారణ ప్రజలను కాల్చి చంపుతున్నరు



**పెన్ పవర్ డెస్క్:** మావోయిస్టుల పేరుతో సాధారణ ప్రజలను కాల్చి చంపుతున్నారని టీజేఎస్ పార్టీ చీఫ్, ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ తక్షణమే నిలిపివేసి కాల్పుల విరమణ ప్రకటించి సీపీఐ(మావోయిస్టు) పార్టీతో శాంతి చర్చలకు పూనుకోవాలని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం (జూన్ 1) శాంతి చర్చల(పీస్ డైలాగ్) కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పలు రాజకీయ పార్టీలు, వామపక్ష, విప్లవ పార్టీలు, పౌర, మానవ హక్కుల,

వివరాలు 2లో..

## జగన్, లోకేశ్ మధ్య వాదనలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టే ఉంది

- పదో తరగతి రీకౌంటింగ్‌పై జగన్, లోకేశ్ వాదనలు హాస్యాస్పదమన్న షర్మిల
- వైసీపీ హయాంలో రీకౌంటింగ్‌లో 20% మందికి అదనపు మార్కులు
- కూటమి ప్రభుత్వంలో 30 వేల దరఖాస్తులకు 11 వేల మందికి ఫస్ట్ క్లాస్
- ఇది ప్రభుత్వాల వైఫల్యమేనన్న ఏపీ కాంగ్రెస్ చీఫ్
- అన్ని పేపర్లు ఉచితంగా రీవెరిఫికేషన్ చేయాలని డిమాండ్



**పెన్ పవర్ డెస్క్:**పదో తరగతి పరీక్ష ఫలితాల రీకౌంటింగ్ విషయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్, ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మధ్య జరుగుతున్న వాదనలు "దెయ్యాలు వేదాలు వల్లించినట్లు" ఉన్నాయని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. విద్యావ్యవస్థను గత, ప్రస్తుత ప్రభుత్వాలు భ్రష్టు పట్టించాయని ఆమె ఆరోపించారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేశారు."వైసీపీ పాలనలో ప్రతి సంవత్సరం రీకౌంటింగ్‌లో ఫెయిల్ అయిన విద్యార్థుల్లో దాదాపు 20 శాతం మంది తిరిగి అధిక మార్కులతో పాస్ అయ్యేవారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో కూడా అదే పరిస్థితి నెలకొంది. రీకౌంటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న 30 వేల మంది విద్యార్థుల్లో ఏకంగా 11 వేల మందికి ఫస్ట్ క్లాస్ మార్కులు రావడం ఆశ్చర్యం కలిగిస్తోంది. దీన్నిబట్టి పేపర్ల మూల్యాంకనంలో ఎంత చిత్తశుద్ధి ఉందో,

వివరాలు 2లో..

## పాత బకాయిల చెల్లింపు తర్వాతే పీఆర్సీ



**పెన్ పవర్ డెస్క్:**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల సానుకూల దృక్పథంతో ఉన్నారని, ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ, ఉద్యోగ సంఘాల నేత అశోక్ బాబు కొనియాడారు. ముఖ్యంగా పాత బకాయిల చెల్లింపు విషయంలో ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ఇచ్చారని, ఆ తర్వాతే పీఆర్సీ ప్రక్రియ చేపడతామని చెప్పారని ఆయన తెలిపారు. ఉద్యోగ సంఘాల సమావేశంలో అశోక్ బాబు ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల చిరకాల డిమాండ్ అయిన పీఆర్సీ (వేతన సవరణ సంఘం)

వివరాలు 2లో..

- సీఎం చంద్రబాబు ఉద్యోగులకు అనుకూల నిర్ణయాలు తీసుకుంటున్నారని అశోక్ బాబు కితాబు
- పాత బకాయిలు చెల్లించాకే కొత్త పీఆర్సీపై సీఎం చంద్రబాబు స్పష్టత
- కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాల పెంపుపై దృష్టి సారించాలని విజ్ఞప్తి
- అవర్లీ లెక్చరర్ల జీతాల పెంపును ప్రస్తావించిన అశోక్ బాబు
- వ్యక్తిగత ప్రయోజనాలు వీడి ఐక్యంగా పనిచేయాలని ఉద్యోగ సంఘాలకు పిలుపు

# ఆమెను విడుదల చేయకపోతే బెంగాల్ మరో ఉత్తర కొరియా అవుతుంది

**పెన్ పవర్ డెస్క్:**సోషల్ మీడియాలో పెట్టిన ఓ పోస్ట్ వ్యవహారంలో కోల్ కతా విద్యార్థిని శర్మిష్ఠ పనోలీ అరెస్ట్ కావడాన్ని బాలీవుడ్ నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ తీవ్రంగా ఖండించారు. ఇది అన్యాయమని, ఉత్తర కొరియా తరహా నియంతృత్వాన్ని తలపిస్తోందని ఆమె వ్యాఖ్యానించారు. ఈ విషయంలో ఇప్పటికే పలువురు ప్రముఖులు షర్మిష్ఠకు మద్దతుగా నిలిచారు. ఢిల్లీలో ఇవాళ జరిగిన ఓ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కంగనా ఈ వ్యాఖ్యలు చేశారు. ఇన్ఫ్లుయెన్సర్, న్యాయ విద్యార్థిని అయిన శర్మిష్ఠను కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేయడం వల్ల ఆమె కెరీర్‌కు నష్టం వాటిల్లుతుందని కంగనా ఆందోళన వ్యక్తం చేశారు. "ఏ అమ్మాయికి లేదా ఇలాంటి నిర్బంధం ఎదురుకాకూడదు" అని ఆమె అన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని తృణమూల్ ప్రభుత్వంపై కంగనా విమర్శలు గుప్పించారు. "పశ్చిమ బెంగాల్ రాష్ట్రాన్ని మరో ఉత్తర కొరియాగా మార్చవద్దని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను" అని కంగనా పేర్కొన్నారు. "ప్రతి పౌరుడికీ ప్రజాస్వామ్య హక్కులు ఉంటాయి. ఒకవేళ ఆమె ఏదైనా అభ్యంతరకరమైన వ్యాఖ్య చేసి ఉంటే, దానికి తర్వాత క్షమాపణ కూడా చెప్పారు. ఆమె సాధారణ సందర్భంలోనే ఆ వ్యాఖ్య చేసినట్లు అనిపిస్తోంది. ఈ రోజుల్లో యువత ఇలాంటి భాషను సాధారణంగానే వాడుతున్నారు" అంటూ కంగనా వివరించారు.' ఆపరేషన్ సిందూర్' సమయంలో మతపరమైన వ్యాఖ్యలున్న వీడియోలను పోస్ట్ చేశారన్న ఆరోపణలపై 22 ఏళ్ల శర్మిష్ఠ పనోలీని కోల్‌కతా పోలీసులు నిన్న హర్యానాలోని గురుగ్రామ్‌లో అరెస్ట్ చేశారు. ఆ తర్వాత శర్మిష్ఠ ఆ వీడియోను తొలగించి, బహిరంగంగా క్షమాపణ కూడా చెప్పారు. మే 15న గార్డెన్ రీచ్ పోలీస్ స్టేషన్‌లో ఆమెపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో మతప్రాతిపదికన విద్వేషాలు రెచ్చగొట్టడం, ఉద్దేశపూర్వకంగా మత మనోభావాలను దెబ్బతీయడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం వంటి అభియోగాలను భారతీయ న్యాయ సంహిత కింద చేర్చారు. అరెస్ట్ అనంతరం శర్మిష్ఠను కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఆమెకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది.

## ఎడిటర్ వ్యూ

### చంద్రబాబు లెక్క కరెక్ట్ గా వర్క్ అవుట్ అయితే..

# ఈసారి కూడా విజయమేనా?

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మళ్లీ అదే నినాదదం అందుకున్నట్లు కనపడుతుంది. 2014లో చేసినట్లే ఆయన మరోసారి రిపీట్ చేస్తున్నట్లు కనపడుతుంది. అమరావతి, పోలవరం నామస్మరణతోనే ఆయన ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు కనపడుతుంది. 2014లోనూ అదే స్ట్రాటజీతో ఆయన ముందుకు వెళ్లారు. ఈ రెండు పూర్తి కావాలంటే మరోసారి తనకు అధికారాన్ని ప్రజలు అప్పగిస్తారని భావించారు. కానీ 2019 లో మాత్రం చంద్రబాబు నాయుడు వ్యూహం దెబ్బతినింది. ఆయన ఆలోచనలకు అనుగుణంగా ప్రజలు లేరన్నది అర్థమయింది. మళ్లీ 2024 ఎన్నికల్లో గెలిచిన తర్వాత కూడా ఆ రెండు నినాదాలనే అందుకున్నారు.

**బనకచర్ల ప్రాజెక్టుతో రైతులను...**

అయితే ఈసారి అమరావతి, పోలవరం ప్రాజెక్టుకు తోడు కొత్తగా బనకచర్ల ప్రాజెక్టును తెరపైకి తీసుకు వచ్చారంటున్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణమే పూర్తి కాలేదు. అలాంటిది ఎనభై వేల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం సాధ్యాసాధ్యాలను పరిశీలించకుండా గేమ్ ఛేంజర్ అంటూ చెప్పడం చూస్తుంటే రైతులను ఆకట్టుకోవడానికే ఈ ప్రయత్నమన్న విమర్శలు వైసీపీ నేతలు చేస్తున్నారు. గతంలో ఎలాగయితే అమరావతి, పోలవరం పనులు పూర్తి చేయకుండానే దిగిపోయారో... ఈసారి కూడా మళ్లీ ఇవి పూర్తికావంటూ వైసీపీ సోషల్ మీడియాలో పోస్టింగ్ లో విమర్శలు చేస్తున్నారు. కానీ చంద్రబాబు మాత్రం గేమ్ ఛేంజర్ తో మరోసారి అధికారంలోకి వస్తామని గట్టిగా నమ్ముతున్నారు.

**జగన్ పాలన చూసిన తర్వాత...**

మహానాడు కడపలో విజయవంతం కావడంతో మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అధికారం తనదేనని చంద్రబాబు భావిస్తున్నారు. 2019 ఎన్నికలకు ముందు జగన్ పాలనను ప్రజలు చూడలేదని, అందుకే ఆ స్థాయిలో గెలిపించారని, కానీ జగన్ ఐదేళ్ల పాలన చూసిన తర్వాత ఏ వర్గమూ మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాలని కోరుకోదని చంద్రబాబు గట్టిగా నమ్మకంగా ఉన్నారు. అందుకే చంద్రబాబులో అంత విశ్వాసం కనిపిస్తుందని టీడీపీ నేతలు అంటున్నారు. మరొకవైపు కూటమితోనే ఈసారి కూడా పోటీ చేస్తాం కాబట్టి ఓట్ల చీలిక అంటూ జరగదని, మరొకసారి అధికారంలోకి రావడం ఖాయమన్న ఉద్దేశ్యంతోనే చంద్రబాబు ఉన్నారు. టీడీపీ సీనియర్ నేతలు కూడా ఇదే రకమైన అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**ఇచ్చిన హామీలను...**

ఇక రానున్న కాలంలో ఇచ్చిన హామీలను ఎటూ అమలు చేస్తాం కాబట్టి ప్రజల్లో తొలి ఏడాది ఏదైనా అసంతృప్తి ఉన్నప్పటికీ అదితొలిగి పోతుందని, అంటున్నారు. జూన్ నెలలలో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకం అమలు చేస్తారు. ఆగస్టు పదిహేనో తేదీన మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేయనున్నారు. ఇక పథకాల అమలు క్యాలెండర్ ను కూడా విడుదల చేస్తామని చెప్పడంతో చంద్రబాబు కొంత దూకుడుగానే వెళుతున్నట్లు కనిపిస్తుంది. మరొక వైపు నాలుగేళ్ల ముందుగానే పింఛను మొత్తాన్ని పెంచే ఆలోచన ఉందని చెప్పి వృద్ధులు, వితంతవులు, దివ్యాంగులు వంటి వారిని ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. దాదాపు అరవై ఐదు లక్షల మంది ఉండటంతో ఆ ఓటు బ్యాంకును సుస్థిరపర్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. మరి చంద్రబాబు ఆలోచనలు వర్క్ అవుట్ అవుతాయా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

# వరుసగా రెండో నెల కూడా రూ.2 లక్షల కోట్లకు పైగా జీఎస్టీ

- మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ నేడు అధికారిక గణాంకాలను విడుదల చేసింది. దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉందని, వినియోగ వృద్ధి స్థిరంగా కొనసాగుతోందని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. జీఎస్టీ వసూళ్లు రూ.2 లక్షల కోట్ల మార్కును దాటడం ఇది వరుసగా రెండో నెల కావడం విశేషం. ఏప్రిల్ నెలలో జీఎస్టీ వసూళ్లు రూ.2.37 లక్షల కోట్లతో సరికొత్త ఆల్–టైమ్ రికార్డును సృష్టించిన సంగతి తెలిసిందే. మార్చి నెలతో పోలిస్తే అది 13 శాతం పెరుగుదల. ఆర్థిక సంవత్సరం ముగింపు, ఖాతాల సర్దుబాటు వంటి అంశాలు ఏప్రిల్ వసూళ్ల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలిచాయి. అయితే, మే నెలలో కూడా జీఎస్టీ వసూళ్లు బలంగా ఉండటం, ఈ వృద్ధి కేవలం సీజనల్ అంశాలకే పరిమితం కాలేదని స్పష్టం చేస్తోంది.రీఫండ్లను పరిగణనలోకి తీసుకున్న తర్వాత నికర జీఎస్టీ ఆదాయం కూడా గణనీయంగా పెరిగింది. ఇది 20 శాతానికి పైగా వృద్ధితో రూ.1.73 లక్షల కోట్లకు చేరింది. వివరాల్లోకి వెళితే, దేశీయ లావాదేవీల ద్వారా వసూలైన జీఎస్టీ 13 శాతం పెరగ్గా, దిగుమతుల ద్వారా వచ్చిన ఆదాయం ఏకంగా 25.7 శాతం పెరిగింది.మరోవైపు, భారత ఆర్థిక వ్యవస్థ కూడా స్థిరమైన వృద్ధి సంకేతాలను చూపుతోంది. మే 30న విడుదలైన గణాంకాల ప్రకారం, 2024 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 6.5 శాతం వృద్ధి లక్ష్యాన్ని దేశం సాధించింది. జనవరి నుంచి మార్చి త్రైమాసికంలో ఆర్థిక వ్యవస్థ 7.4 శాతం వృద్ధి చెంది, అంతకుముందున్న మందగమనం నుంచి బలంగా పుంజుకుంది.వృద్ధికి కీలకమైన వినియోగం కూడా ఏడాది కాలంలో మెరుగుపడింది. క్రితం ఆర్థిక సంవత్సరంలో 5.6 శాతం వృద్ధి చెందిన వినియోగం మళ్లీ పుంజుకుంది. ఏప్రిల్ నెలలో గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్స్ వంటి కన్స్యూమర్ డ్యూరబుల్ గూడ్స్ ఉత్పత్తి 6.4 శాతం వృద్ధి చెందింది. మార్చిలో ఇది 6.9 శాతంగా నమోదైంది.గత నెల (ఏప్రిల్)లో జీఎస్టీ వసూళ్లు రికార్డు స్థాయిలో రూ.2.37 లక్షల కోట్లకు చేరాయి. అంతకు ముందు సంవత్సరం ఏప్రిల్‌లో రూ.2.10 లక్షల కోట్లుగా ఉన్న వసూళ్లతో పోలిస్తే ఇది 12.6 శాతం ఎక్కువ. పెరిగిన ఆర్థిక కార్యకలాపాలు, మెరుగైన పన్ను చెల్లింపుల నిబద్ధత వల్లే ఏప్రిల్ నెలలో జీఎస్టీ వసూళ్లు పెరిగాయని ఒక సీనియర్ అధికారి అప్పట్లో తెలిపారు.

# తనది దేగకన్ను అన్న చంద్రబాబుకు పోలీసుల హింస కనిపించదా?

- మొదటి పేజీ తరువాయి

మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని, చట్టాలను అపహాస్యం చేస్తూ తెనాలిలో పోలీసులు నడిరోడ్డుపై పట్టపగలు ముగ్గురు దళిత, మైనార్టీ యువకులను హింసిస్తే చంద్రబాబు డేగ కన్నుకు కనిపించలేదా అని ప్రశ్నించారు. వారిపై చర్య తీసుకుంటే తాను చట్టవిరుద్ధంగా అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ వైయస్‌ఆర్‌సీపీ శ్రేణులపై పెట్టిస్తున్న తప్పుడు కేసులు, వేధింపులను పోలీసులు ప్రశ్నిస్తారనే భయంతోనే చంద్రబాబు నోరు మెదపడం లేదని ధ్వజమెత్తారు. పోలీసుల హింసకు గురైన బాధితులను పరామర్శించేందుకు ఈనెల 3వ తేదీన మాజీ సీఎం వైయస్ జగన్ తెనాలికి వెడుతున్నారని వెల్లడించారు.

**ఇంకా ఆయనేమన్నారంటే..**

తెనాలి అయితానగర్‌కు చెందిన జాన్ విక్టర్, దోమా రాజేష్,షేక్ బాబూలాల్ అనే యువకులు చిరంజీవి అనే కానిస్టేబుల్‌పై దాడి చేశారని వారిపై 307 కేసు పెట్టారు. చట్టప్రకారం వారిని అరెస్ట్ చేసి కోర్ట్‌కు పంపాల్సింది పోయి, వారిని పట్టుకుని నడిరోడ్డుపై లాఠీలతో చావబాదారు. వారంతా దళిత, మైనార్టీ వర్గాలకు చెందిన వారు. ఈ హింసను చూస్తుంటే అసలు ప్రజస్వామ్యం ఈ రాష్ట్రంలో ఉందా అనే అనుమానం కలుగుతోంది. దీనిని మానవ హక్కుల సంఘాలు ప్రశ్నిస్తే, వారిపై రౌడీషీట్లు ఉన్నాయని, రౌడీలకు సపోర్ట్ చేస్తారా అని ఎదురుదాడి చేస్తున్నారు. చట్టాన్ని పోలీసులే చేతుల్లోకి తీసుకుంటే ఇక కోర్ట్‌లు ఎందుకు? విచారణలు ఎందుకు? శిక్షలు ఎందుకు? ప్రజాస్వామిక వ్యవస్థలో తప్పు చేసిన వారిని శిక్షించేందుకు చట్టాలు ఉన్నాయి, కోర్ట్‌లు ఉన్నాయి. వాటికి అనుగుణంగా పోలీసుల పనిచేయాలే తప్ప, తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడానికి వీలు లేదు. తనది డేగ కన్ను అని చెప్పుకునే సీఎం చంద్రబాబుకు ఈ దారుణం కనిపించలేదా? పోలీసులను మందలించడానికి ఎందకు భయపడుతున్నారు? ఇటువంటి ఘటనలు సమాజానికి తప్పుడు సంకేతాలను పంపుతాయి.

# వైసీపీ పైశాచికత్వం ఏమాత్రం తగ్గలేదు

- మొదటి పేజీ తరువాయి

ఉన్న మార్గంలో వెళుతున్న ఓ బాలుడి సైకిల్ ను వైసీపీ కార్యకర్తలు లాక్కున్నారు. సైకిల్‌ను గాల్లో తిప్పి.. నేలకేసి కొట్టి కాళ్లతో తొక్కుతూ పైశాచిక ఆనందం పొందారు. ఈ చర్యలతో భయపడిన బాలుడు ఏడుస్తున్నా వారు పట్టించుకోలేదు. సెల్ ఫోన్ కెమెరాలలో రికార్డు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ వీడియోను మంత్రి లోకేశ్ రీట్వీట్ చేస్తూ.. "అబ్బే.. వాళ్లేమీ మారలేదు. మారరు కూడా. ఏ ముహూర్తాన సైకో అని పెట్టామో కానీ ఆ పేరును సార్థకం చేసుకోవడానికి నిరంతరం పనిచేస్తూనే ఉంటారు. అందుకే నాటికీ, నేటికీ, ఎప్పటికీ అదో సైకో పార్టీనే.. వాళ్ల నాయకుడు ఓ సైకో! ప్రజలు బుద్ధి చెప్పినా మారని వాళ్ల ఆలోచనలను, చిన్న పిల్లవాడి చేతి నుంచి సైకిల్ లాక్కొని దాన్ని తొక్కుతూ, విరగ్గొడుతూ చేస్తున్న వికృత చేష్టలను సమాజం మరింతగా అర్థం చేసుకోవాలని ఈ వీడియోను పోస్ట్ చేస్తున్నాను" అని లోకేశ్ పేర్కొన్నారు.

# పాత బకాయిల చెల్లింపు తర్వాతే పీఆర్సీ

- మొదటి పేజీ తరువాయి

ఏర్పాటుపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో తాను చర్చించినట్లు అశోక్ బాబు వెల్లడించారు. "పీఆర్సీ కమిషన్ వేయడం వల్ల ప్రభుత్వానికి వచ్చిన నష్టం ఏమీ లేదు. అయితే, పాత బకాయిలు చెల్లించిన తర్వాతే కొత్త పీఆర్సీ ప్రక్రియను ప్రారంభిద్దాం. లేకపోతే పాతవి, కొత్తవి కలిపి ప్రభుత్వానికి చెల్లింపులు కష్టమవుతాయి అని సీఎం చంద్రబాబు నాతో స్పష్టంగా చెప్పారు" అని అశోక్ బాబు వివరించారు. వారం, పది రోజుల్లో దీనిపై ఒక నిర్ణయం తీసుకుని, దశలవారీగా పాత బకాయిలు చెల్లించి, అనంతరం పీఆర్సీ ప్రక్రియను ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. గతంలో 1000 కోట్లు, ఇటీవల మరో 7000–8000 కోట్లు ఉద్యోగులకు చెల్లించారని, బ్యాలెన్స్ సున్నా చేయడం ఇదే మొదటిసారని అశోక్ బాబు గుర్తుచేశారు.కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాల పెంపుదల, వారి సర్వీసుల క్రమబద్ధీకరణ వంటి అంశాలు కూడా పీఆర్సీతో ముడిపడి ఉన్నాయని అశోక్ బాబు అభిప్రాయపడ్డారు. నెలకు 10,000, 15,000, 20,000 రూపాయలతో వారు ఎలా జీవిస్తున్నారో ఆలోచించాలని, లక్షకు పైగా జీతం తీసుకుంటున్న ఉద్యోగులు వారి సమస్యల గురించి కూడా మాట్లాడాలని ఆయన సూచించారు. సమాన పనికి సమాన వేతనం అనే నినాదాన్ని అందరూ గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. గతంలో తాము, లోకేశ్ గారు చొరవ చూపడంతో అవర్లీ లెక్చరర్ల జీతాలను 10,500 రూపాయల నుంచి 27,500 రూపాయలకు పెంచిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. తక్కువ జీతంతో ఎంఫిల్ చదివిన లెక్చరర్ పాఠాలు చెబితే, విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉద్యోగ సంఘాల తీరుపై కూడా అశోక్ బాబు స్పందించారు. "ప్రస్తుతం ఉద్యోగ సంఘాలు గ్రూపులుగా విడిపోయాయి. కొందరు అమ్ముడుపోయారు, మరికొందరు రాజకీయ లబ్ధి కోసం వివిధ పార్టీల చుట్టూ తిరుగుతున్నారు" అని ఆయన విమర్శించారు. ఎన్జీవో సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా లేదని స్పష్టం చేస్తూనే, మారుతున్న కాలానికి అనుగుణంగా కొంత రాజకీయపరమైన అవగాహన, లాబీయింగ్ అవసరమని అభిప్రాయపడ్డారు. ఎక్కడ ఉద్యమించాలో, ఎక్కడ చర్చలు జరపాలో నాయకత్వం సరైన సమయంలో నిర్ణయించుకోవాలని సూచించారు.తాను 2019 నుంచి 2024 వరకు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీగా, సెంట్రల్ ఆఫీస్ సెక్రటరీగా ఉన్న సమయంలో ఉద్యోగుల కోసం అనేక విషయాల్లో కృషి చేశానని, కొన్నిసార్లు వారి కోసం చేసిన పనులకు తానే ఆశ్చర్యపోయిన సందర్భాలు కూడా ఉన్నాయని అశోక్ బాబు అన్నారు. "పీఆర్సీ ఇప్పిస్తే కిందిస్థాయి ఉద్యోగులకు కూడా ప్రయోజనం కలుగుతుంది, వారి బతుకుల్లో కొద్దో గొప్పో వెలుగులు వస్తాయనేదే నా ఆలోచన" అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆర్థిక ఇబ్బందులు ఉద్యోగులకు సంబంధించినవి కావని, ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని, ఫైనాన్స్ వ్యవహారాలు ప్రభుత్వం చూసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. కింది స్థాయి ఉద్యోగుల డిమాండ్లను పట్టించుకోకుండా, మానవతా దృక్పథం లేకుండా కేవలం తమ గురించే ఆలోచిస్తే ప్రయోజనం ఉండదని హితవు పలికారు. సీఎం చంద్రబాబు పైకి కనిపించే వ్యక్తి వేరని, లోపల వ్యక్తి వేరని, గతంలో రైతు రుణమాఫీ కింద ఇవ్వాల్సిన వాయిదా లాంటి 5400 కోట్ల రూపాయల పీఆర్సీ ఎరియర్లను ఉద్యోగులకు అందించారని, యనమల రామకృష్ణుడు సూచన మేరకు ఆ మొత్తం చెల్లించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వం సానుకూలంగా ఉన్నప్పుడు నాయకత్వం కూడా దానికి తగ్గట్టుగా వ్యవహరించాలని అశోక్ బాబు సూచించారు.

# జగన్, లోకేశ్ మధ్య వాదనలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టే ఉంది

- మొదటి పేజీ తరువాయి

ఎంత క్రమశిక్షణతో పేపర్లు దిద్దారో అర్థం చేసుకోవచ్చు. ఫలితాల్లో పారదర్శకత కొరవడిందని స్పష్టమవుతోంది. విద్యావ్యవస్థను పూర్తిగా నాశనం చేశారనడానికి ఇంతకంటే నిదర్శనం మరొకటి అవసరం లేదు" అని షర్మిల విమర్శించారు. గత పదేళ్లుగా రాష్ట్రంలో విద్యార్థులు కాదు, ప్రభుత్వాలే ఫెయిల్ అవుతున్నాయని షర్మిల దుయ్యబట్టారు. "వాస్తవానికి ఫెయిల్ అయ్యింది విద్యార్థులు కాదు. పేపర్లు సరిగ్గా దిద్దలేని వైసీపీ, కూటమి ప్రభుత్వాలే రాష్ట్రంలో గత 10 ఏళ్లుగా ఫెయిల్ అవుతున్నాయి. పిల్లల భవిష్యత్తును నిర్ణయించడంలో విఫలమైన వీళ్లు రాష్ట్రాన్ని ఏం ఉద్ధరిస్తారు? చదువులతో చెలగాటం ఆడుతున్నారు. విద్యార్థుల ప్రాణాలతో ఆటలాడుకుంటున్నారు. ధనదాహం మీద ఉన్న శ్రద్ధ విద్యావ్యవస్థను బాగుచేయడం మీద వీరికి లేదు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

"30 వేల మంది విద్యార్థులకు సంబంధించి 60 వేల పేపర్లకు రీకౌంటింగ్ దరఖాస్తులు వస్తే, అందులో 11 వేల మందికి అత్యున్నత మార్కులు రావడం పూర్తిగా మీ ప్రభుత్వ వైఫల్యమే. విద్యాశాఖ మంత్రిగా లోకేష్ గారు విఫలమైనట్లే. దీనిపై తక్షణమే విచారణ జరిపించాలి. పరీక్ష రాసిన ప్రతి విద్యార్థి పేపర్‌ను ఉచితంగా రీవెరిఫికేషన్ చేయాలి" అని షర్మిల డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకునే హక్కు ఏ ప్రభుత్వానికీ లేదని ఆమె స్పష్టం చేశారు.

# డీజీపీకి లేఖ రాసిన టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి

**పెన్ పవర్ డెస్క్:**తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలకమండలి సభ్యుడు, బీజేపీ నేత భాను ప్రకాశ్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. వైసీపీ నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని, టీటీడీ పాలనను అస్థిరపరిచేందుకు కుట్ర పన్నుతున్నారని, దీనిపై సమగ్ర దర్యాప్తు జరపాలని ఆయన నేడు ఆంధ్రప్రదేశ్ డీజీపీని కోరారు. ఈ మేరకు డీజీపీకి ఒక లేఖ రాశారు. వైసీపీ నాయకులు వేంకటేశ్వర స్వామి ఆలయ వ్యవహారాలను నిర్వహించే టీటీడీ ప్రతిష్ఠను ఉద్దేశపూర్వకంగా దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని భాను ప్రకాశ్ రెడ్డి తన లేఖలో ఆరోపించారు. ఇటీవల వైసీపీ నేతలు టీటీడీపై అనేక ఆరోపణలు చేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. 2024 ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేని వైసీపీ నాయకులు, తమ పత్రికల్లో తప్పుడు వార్తలు ప్రచురిస్తూ ఈ పవిత్ర సంస్థ చర్యలను ఉద్దేశపూర్వకంగా దెబ్బతీస్తున్నారని, తద్వారా ఎన్డీయే ప్రభుత్వంపై దాడి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని భాను ప్రకాశ్ రెడ్డి ఆరోపించారు. ముఖ్యంగా వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఇటీవల టీటీడీ గోశాలలో సరైన నిర్వహణ లేక వందలాది ఆవులు మరణించాయని ఆరోపణలు చేశారని, దీనికి సంబంధించి కొన్ని నకిలీ వీడియోలను సోషల్ మీడియాలో ప్రచారం చేశారని ఆయన తెలిపారు.అంతేకాకుండా, వైసీపీ నాయకులు తిరుమల కొండపై ఒక వ్యక్తితో అన్యమతానికి సంబంధించిన ప్రార్థనలు చేయించి, ఆ వీడియోను సోషల్ మీడియాలో అప్ లోడ్ చేశారని భాను ప్రకాశ్ రెడ్డి ఆరోపించారు. క్యూ లైన్లను సరిగ్గా నిర్వహించడం లేదని, భక్తులను సరిగ్గా పట్టించుకోవడం లేదని కూడా ప్రతిపక్ష పార్టీ నేతలు తప్పుడు ఆరోపణలు చేశారని టీటీడీ సభ్యుడు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత వైసీపీ నేతలు రాజకీయంగా నిరుద్యోగులుగా మారారని, అందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని భానుప్రకాశ్ రెడ్డి విమర్శించారు. "ఈ ఘటనలు యాదృచ్ఛికంగా లేదా అకస్మాత్తుగా జరిగినవి కావు. ఇవి ఒక ప్రణాళిక ప్రకారం జరుగుతున్న నేరపూరిత కుట్ర అని నేను అనుమానిస్తున్నాను. ఈ కుట్ర వెనుక వైసీపీ అగ్ర నాయకుల హస్తం ఉందని కూడా నేను భావిస్తున్నాను" అని ఆయన తన లేఖలో పేర్కొన్నారు."ఈ పరిస్థితుల్లో, టీటీడీ ప్రతిష్ఠను ఉద్దేశపూర్వకంగా దెబ్బతీస్తూ, ప్రజల మనోభావాలను గాయపరుస్తూ, తద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు వైసీపీ నాయకులు చేస్తున్న కుట్రపూరిత చర్యలపై దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉంది" అని భాను ప్రకాశ్ రెడ్డి డిమాండ్ చేశారు.

### మావోయిస్టుల పేరుతో సాధారణ

# ప్రజలను కాల్చి చంపుతున్నరు

- మొదటి పేజీ తరువాయి

ప్రజా సంఘాలు పాల్గొన్నాయి. ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ.. మావోయిస్టులపై జరుగుతున్న దాడులు నిలిపివేసేందుకు చర్చలు జరగాలన్నారు. సామాజిక, ఆర్థిక అవసరాల నేపథ్యంలో జరుగుతున్న పోరాటాలను శాంతి చర్చలతో పరిష్కరించుకోవాలని సూచించారు. సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు చర్చలు జరపాలని అన్నారు. కేంద్రం, మావోయిస్టులు శాంతియుతంగా సమస్యలు పరిష్కరించాలని కోరారు. మావోయిస్టులతో శాంతి చర్చల కోసం పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకువెళ్లి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ప్రస్తుతం దండకారణ్యంలో జరుగుతున్న ఆపరేషన్ కగార్ ఆపి కాల్పుల విరమణ ప్రకటించి.. కేంద్రం, మావోయిస్టులు శాంతి చర్చలు జరపడానికి మద్దతిస్తున్నామన్నారు.

# చంద్రబాబు గారు... పేదలకు 'రేషన్' కష్టాలు ఎందుకు తెస్తున్నారు..? ఇదేనా మీ విజన్..?'

- మొదటి పేజీ తరువాయి

ఏమాత్రం సబబుగా లేవని జగన్ విమర్శించారు. "ఈ ప్రభుత్వానికి మానవత్వం ఉందా?" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నెలకు రూ.10,000 ఇస్తామంటూ వాలంటీర్లను ఎన్నికల్లో వాడుకుని, అధికారంలోకి వచ్చాక వారిని రోడ్డుమీద నిలబెట్టారని జగన్ ఆరోపించారు. హేతుబద్ధీకరణ పేరుతో గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉన్న 33 వేల శాశ్వత ఉద్యోగాలకు శాశ్వతంగా సమాధి కట్టారని విమర్శించారు. విలేజ్ క్లినిక్‌లు, ఫ్యామిలీ డాక్టర్ సేవలు, ఆర్బీకేలు, సచివాలయాలు అన్నింటినీ నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. రేషన్ వాహనాల తొలగింపుతో పేదలకు కష్టాలు మరింత పెరిగాయని, ఆ వాహనాలపై ఆధారపడ్డ 20 వేల మంది ఉద్యోగులు రోడ్డున పడ్డారని, వారికి కనీసం ప్రత్యామ్నాయం కూడా చూపలేదని అన్నారు. మొత్తంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాలంటీర్లు, ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్, ఏపీ ఫైబర్ నెట్‌లలో తొలగించిన వారితో కలిపి సుమారు 3 లక్షల మంది ఉద్యోగాలు కోల్పోయారని జగన్ ఆరోపించారు. ఏడాది పాలనలోనే ఇన్ని లక్షల కుటుంబాల పొట్టకొట్టడం చంద్రబాబుకు మాత్రమే సాధ్యమని ఆయన తీవ్రంగా విమర్శించారు.

# మన 'బ్రహ్మోస్' క్షిపణికి పాక్ ప్రధాని గొప్ప ప్రచారకర్త అయ్యారు

**పెన్ పవర్ డెస్క్:**రక్షణ పరికరాల తయారీలో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా గణనీయమైన పురోగతి సాధిస్తోందని, దేశ నాగరికతా విలువలదే అసలైన బలమని బీజేపీ యువనేత, తమిళనాడు బీజేపీ మాజీ చీఫ్ కె. అన్నామలై అన్నారు. నేడు ఢిల్లీలో జరిగిన ఒక బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, భారత రక్షణ సాంకేతిక పరిజ్ఞానంపై, ముఖ్యంగా బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణిపై అంతర్జాతీయంగా ఆసక్తి విపరీతంగా పెరుగుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను ఉద్దేశిస్తూ అన్నామలై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ప్రతిరోజూ బ్రహ్మోస్ క్షిపణికి పాకిస్థాన్ ప్రధానమంత్రే గొప్ప ప్రచారకర్తగా వ్యవహరిస్తున్నారు. ఆయన దాదాపు మన రాయబారిగా మారిపోయారు," అని అన్నామలై అనడంతో సభలో చప్పట్లు మారుమోగాయి. అజర్‌బైజాన్‌లో షెహబాజ్ షరీఫ్ ఇటీవల చేసిన ఒక ప్రకటనను ప్రస్తావిస్తూ, "వారు ప్రార్థనల అనంతరం దాడి చేయాలని ప్రణాళిక వేస్తున్నట్లు తెలిసింది. జేడీ వాన్స్ ప్రస్తావించిన దానికి ఇది కొంత దగ్గరగా ఉంది. కానీ, భారత్ ఒకటి రెండు గంటల ముందే స్పందించి బ్రహ్మోస్ దాడితో వారి విశ్వసనీయతను దెబ్బతీసింది. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత, సుమారు 16 దేశాలు తమ రక్షణ దళాల కోసం బ్రహ్మోస్ క్షిపణులను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపినట్లు నివేదికలు చెబుతున్నాయి" అని అన్నామలై వివరించారు.రక్షణ రంగంలో స్వావలంబన కోసం మోదీ ప్రభుత్వం చేస్తున్న కృషిని అన్నామలై ప్రశంసించారు. "చాలా కాలం పాటు మనం పాశ్చాత్య దేశాల సైనిక సాంకేతికత ఎంతో ఉన్నతమైనదని భ్రమపడ్డాం. దాని ఫలితంగా భారత రక్షణ సంస్థలు నిర్లక్ష్యానికి గురయ్యాయి. కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీజీ నాయకత్వంలో రక్షణ రంగానికి అపూర్వమైన ప్రోత్సాహం లభించింది. 2024–25 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ రక్షణ ఉత్పత్తి రూ.1.46 లక్షల కోట్లకు చేరింది" అని ఆయన తెలిపారు.రక్షణ అంశాల నుంచి దేశ నాగరికతా విలువల వైపు ప్రసంగాన్ని మళ్లిస్తూ, భారతదేశ ఆధ్యాత్మిక భౌగోళికత గురించి అన్నామలై మాట్లాడారు. "మన సంప్రదాయంలో మానవుడికి, విశ్వానికి మధ్య సంబంధాన్ని మనం చూస్తాం. ఏ ఒక్క పవిత్ర స్థలమూ ప్రత్యేక హక్కును చాటుకోకపోవడమే మన నాగరికతా బలం. అందుకే దేశవ్యాప్తంగా 51 శక్తి పీఠాలు, 12 జ్యోతిర్లింగాలు ఉన్నాయి. ప్రతి ప్రాంతం పవిత్రమైనదే, ప్రతి స్థలం విశిష్టమైనదే" అని ఆయన అన్నారు.చివరగా, "డ్రోన్లు, సైన్యాలు, శక్తివంతమైన ఆయుధాలతో కాపలా కాస్తున్న మన సరిహద్దుల కంటే కూడా, మన సంస్కృతి, ఆధ్యాత్మికత ద్వారా పెనవేసుకున్న ఈ నాగరికతా ఐక్యతే భారతదేశానికి అతిపెద్ద బలం" అని అన్నామలై వివరించారు.

# ప్రకృతి వనరులు కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకే మావోయిస్టులపై దాడులు

- మొదటి పేజీ తరువాయి

ఒక్క శాతం ధనికుల చేతుల్లో ప్రభుత్వాలు ఉండకూడదనేదే నక్సలిజం లక్ష్యమన్నారు. పటేల్, పట్వారి విధానాలతో దేశంలో నక్సలిజం పాత్ర క్రమ క్రమంగా పెరుగుతూ వస్తుందన్నారు. బీజేపీ హయాంలో అత్యధిక సంఖ్యలో మావోయిస్టులపై దాడులు చేసి హతమార్చారని అన్నారు. ప్రజా ఉద్యమాలలో ఎన్నో పోరాటాలు చేసిన గొప్ప మావోయిస్టులు కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్ చర్యల్లో అసువులు బాశారని పేర్కొన్నారు. కర్రెగుట్టలల్లో మావోయిస్టులపై జరుగుతున్న దాడులను కాంగ్రెస్ పార్టీ క్షుణ్ణంగా పరిశీలిస్తుందని తెలిపారు. ప్రకృతి వనరులను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాలనే నెపంతో కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులపై దాడులుగా చేయిస్తోందే తప్ప.. అక్కడ శాంతి భద్రతల సమస్యలు పెద్దగా లేవన్నారు. మావోయిస్టులపై గత కొద్ది రోజులుగా జరుగుతున్న దాడులను ప్రజాస్వామ్య దేశంలో ఖండించాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని చెప్పారు. కర్రెగుట్టల్లో భారీ ఆయుధాలతో చేస్తున్న నరమేధాన్ని అరికట్టి.. శాంతి చర్చలకు మావోయిస్టులకు అవకాశం కల్పించాల్సిన బాధ్యత కేంద్రం ప్రభుత్వంపై ఉందని అన్నారు.

సమాజంలో మావోయిస్టు పార్టీల మనుగడ ఉండాలని.. అప్పుడే దేశం సరైన మార్గంలో ముందుకు సాగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. మహారాష్ట్రతో పాటు పలు రాష్ట్రాల్లో ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చి ప్రజాస్వామ్యాన్ని అబాసుపాలు చేసిన నీచ చరిత్ర బీజేపీదని ఫైర్ అయ్యారు. సమాజంలో దేవుడు, మతం, కులం పేరుతో బీజేపీ సెంటిమెంట్ రాజకీయాలు చేస్తోందని ధ్వజమెత్తారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

# చౌక ధరల దుకాణాల ద్వారా కార్డుదారులు రేషన్ సరుకులు ప్రారంభం





- తమకు అనుకూలమైన సమయంలో నిత్యవ సర వస్తువులు పొందవచ్చు
- జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూన్,1 :** ప్రతి నెల ఒకటవ తేదీ నుండి 15వ తేదీ లోపు చౌక ధరల దుకాణాల ద్వారా కార్డుదారులు రేషన్ సరుకులు తమకు అనుకూలమైన సమయంలో, ఎటువంటి ఇబ్బందులు లేకుండా పొందవచ్చని జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మ యూర్ అశోక్ తెలిపారు. ఆదివారం ఉదయం విశాఖపట్నం, 18 వ వార్డు, అప్పుఘర్ లో గల చౌక ధర దుకాణం నెంబర్ 0387201 నందు స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, కార్పొరేటర్ గొలగాని మంగవేణీ లతో కలిసి నిత్యవసర సరుకులను రేషన్ కార్డుదారు లకు జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయిం ట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. స్థానిక శాసనస భ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడు తూ 65 సంవత్సరములు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే డీలర్ ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేయడం జరుగుతుం దన్నారు. అధికారులు గాని డీలర్లు గాని ఎటువంటి అవినీతి, అక్రమాలకు పాల్పడిన క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి ఉన్నతాధికా రులకు తెలియజేయవచ్చన్నారు. ప్రతిరోజు ఉదయం 8-00 గంటల నుండి మధ్యాహ్నం 12-00 గంటల వరకు, సాయంత్రం 4-00 గంటల నుండి రాత్రి 8-00 గంటల లోపు రేషన్ సరుకులను పొందవచ్చని తెలిపారు. ప్రస్తుతం బియ్యం పంచదారను పంపిణీ చేయడం జరుగుతుందని, త్వరలో కందిపప్పు మిగిలిన పప్పు ధాన్యాలను కూడా పంపిణీ చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు మరియు వికలాంగులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గొలగాని మంగ వేణి, డీఎస్ఓ, వి.భాస్కర రావు, ఇతర అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# యోగా సనాల ద్వారా ప్రపంచ రికార్డు నెలకొల్పాలి






**5 లక్షల మంది ప్రజలు ఇందులో భాగస్వామ్యం అయ్యేందుకు కృషి**
**యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**
**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూన్ 1 :** అంతర్జాతీయ యోగా దినోత్సవంజూన్ 21వ తేదీన నిర్వహించబోయే వేడుకలలో జిల్లాలో పెద్దఎత్తున ప్రజలను భాగస్వామ్యములను చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారుల ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. యోగాంధ్ర వేడుకలలో భాగంగా ఆదివారం ఉదయం 6.30 నుంచి 8.00 గంటల మధ్యలో ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం తొట్లకొండపై జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో సుమారు 1000 మందితో యోగాసనాల కార్యక్రమం నిర్వహిం చారు. ముందుగా బౌద్ధ గురువులు రాజధమ్మ మయన్మార్,బర్మరే కాంబోడియా, విశాఖపట్నం బౌద్ధ సంఘం సభ్యులు ధర్మచారి, ప్రార్ధనలతో యోగాసనాలను ప్రారంభించారు,ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21వ తేదీన నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా వేడుకలలో ప్రధాని పాల్గొననున్నారని అన్నా రు. ప్రధాన వేదిక ఆర్కే బీచ్ నుండి భీమిలి వరకు యోగాసనాలు వేసేందుకు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సుమారు 5 లక్షల మంది ప్రజలు ఇందులో భాగస్వామ్యం అయ్యేందుకు కృషి చేస్తున్నామన్నారు. యోగా సనాల ద్వారా ప్రపంచ రికార్డు నెలకొల్పేలా కార్యక్రమం చేపడుతున్నట్లుగా కలెక్టర్ తెలిపా రు. ఇందుకోసం విలేజ్ వార్డు స్థాయిలలో యెగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో ట్రైనింగ్ సెంటర్లో 100 చొప్పున, మూడు ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి ప్రజలకు యోగాసనాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జూన్ 21వ తేదీన నిర్వహించబోయే అంతర్జాతీయ యోగా కార్యక్రమానికి వచ్చేవారికోసం రవాణా సదుపా యం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రపంచ యోగ దినోత్సవం అనంతరం కూడా యోగాను ప్రతీ ఒక్కరూ కొనసాగించేలా ప్రజల లో చైతన్యం తీసుకురావాలన్నారు.

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్, భీమిలి ఆర్డిఓ సంగీత మహాదూర్, జిల్లా అధికారులు, నేవీ అధికారులు, బ్రహ్మకుమారి సంస్థ సభ్య లు, యోగ అసోసియేషన్ ప్రతినిధులు, టూరి జం శాఖ అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని యోగాసనాలు నిర్వహించారు.

# ఈనెల 4న రంపచోడవరం సిపిఐ రెండవ మహాసభ




- మండల సిపిఐ కార్యదర్శి "ఇరవాడ దేముడు"

**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 1:**ఈనెల 4న అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ భారత కమ్యూనిస్టు పార్టీ రెండవ మహాసభ నిర్వహిస్తున్నట్లు భారత కమ్యూనిస్టు పార్టీ కొయ్యూరు మండల కార్యదర్శి ఇరవాడ దేముడు తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో దేవుడు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ అల్లూరి జిల్లాలో మరింత బలోపేతానికి ఈ మహాసభలో నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికలే ప్రధాన ఏజెండాగా ఈ మహాసభల్లో చర్చించడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభలకు కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి, అల్లూరి జిల్లా పార్టీ కార్యదర్శి పోట్టీక సత్యనారాయణ, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎంపీటీసీ ఇరవాడ సత్యవేణి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. కావున అల్లూరి జిల్లాలో ఉన్న భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దేవుడు ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఇకపై డిఆర్ డిపోల్లో రేషన్ పంపిణీ...!

- లబ్ధిదారులందరికి రేషన్ అందాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- రాష్ట్ర మాజీ జిసిసి చైర్మన్ "ఎం వి వి ప్రసాద్", మండల ప్రధాన కార్యదర్శి "తోట దొరబాబు"






**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 1:**అర్హులైన లబ్ధిదారులందరికీ అనుకూలమైన సమయానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేషన్ అందించాలన్నదే కూటమి ప్రభుత్వం ధ్యేయమని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి రాష్ట్ర జిసిసి మాజీ చైర్మన్ ఎం వివి ప్రసాద్, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు అన్నారు. ఆదివారం రేవల్లు, మర్రివాడ, డౌనురు, ధర్మవరం గ్రామాల్లో రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంవివి ప్రసాద్, తోట దొరబాబు మాట్లాడుతూ... ప్రతినెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు అన్ని రేషన్ డిపోల్లో నిత్యవసర సరుకులు అందుబాటులో ఉంటాయన్నారు. ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 వరకు సాయంత్రం నాలుగు నుండి రాత్రి 8 వరకు రేషన్ షాపులు తెరిచే ఉంటాయని అన్నారు. లబ్ధిదారులకు తమకు అనుకూలమైన సమయానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా నిత్యవసర సరుకులు తెచ్చుకునే అవకాశం ఉందన్నారు. అలాగే 65 ఏళ్లు పైబడిన వృద్ధులు వికలాంగులకు రేషన్ డీలర్ ద్వారా తమ ఇంటి వద్దనే రేషన్ ఇతర సరుకులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ఇకపై రేషన్ దుకాణాలు ఆదివారం కూడా తెరిచి ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి అందే నిత్యవసర సరుకులు అందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని వారి సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో రేవల్లో సర్పంచ్ జలుమూరివెంకటలక్ష్మి మాజీ ఎంపీపీ గొలిసింగి సత్యనారాయణ, జిసిసి మేనేజర్ విజయ్ కుమార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజన్న దొర, వీఆర్వో సత్యనారాయణ, టిడిపి నాయకులు కొండ నాగేశ్వరరావు, మట్టపర్తి అప్పలరాజు, అరకు పార్లమెంటు ఆర్గనైజింగ్ కార్యదర్శి సుమ్మర్ల సాంబశివరావు, మండల మహిళా అధ్యక్షురాలు బోనంగి సత్యవతి నియోజకవర్గ మహిళా కార్యదర్శి గర్రెంగి రాజేశ్వరి మండల మహిళా కార్యదర్శి గాం రమాదేవి డౌనురు ఉప సర్పంచ్ రాజబాబు యువ నాయకులు కీర్తి కుమార్ పండు దేవి తదితరులు పాల్గొన్నారు

# పండుగలా రేషన్ సరుకులు పంపిణీ



**గాజువాక పెన్ పవర్, జూన్ 01:** కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు 85వ వార్డులో ఫార్మసిటీ కాలనీ, డొంకాడ, పినమడక, బీసీ కాలనీ, పెదమడక, కొండయ్య వలస, దిబ్బపాలెం, దానబోయినపాలెం, లో రేషన్ డిపోలను, పునః ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాలకు 85 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కర్రి దశేంద్ర సభా అధ్యక్షతన స్థానిక కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి, జనసేన అధ్యక్షులు గవర సోమశేఖర్, బిజెపి అధ్యక్షుడు కోసూరి తాతారావు, కూటమి నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు అధ్యక్షుడు దశేంద్ర మాట్లాడుతూ రేషన్ డిపో డీలర్లు ఎటువంటి అవకతవకలు జరగకుండా ప్రజలకి ఇబ్బంది లేకుండా రేషన్ సరఫరా చేయాలని ఏదైతే ప్రభుత్వం ఆదేశించిందో ప్రతి నెల 1 తారీకు నుండి 15వ తారీకు వరకు ఉదయము 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు రేషన్ డిపోలో ఓపెన్ చేసి నడపాలని తెలియపరచడం జరిగింది. కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇంటింటికి వ్యాన్ ద్వారా సరఫరా చేస్తున్నామని చెప్పి ఆ వ్యాన్ ఎప్పుడు వస్తుందో కూడా తెలియని పరిస్థితి ఉండేదని గంట్లకొద్దీ ప్రజలను నిలబెట్టేవారిని ఇప్పుడు రేషన్ షాప్ లో ఇవ్వడం వలన వలన ప్రజలకి ఎప్పుడు ఖాళీ ఉంటే అప్పుడు వెళ్లి రేషన్ తెచ్చుకోవచ్చని అన్నారు. గవర సోమశేఖర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేసిన అవినీతిని కాకినాడ పోర్ట్ లో పవన్ కళ్యాణ్ పేదలకు అందవలసిన రేషన్ అక్రమంగా తరలిస్తుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకోవడం జరిగిందని, అన్నారు.



# అర్హులైన జర్నలిస్టుందరికీ అక్రిడిటేషన్ కార్డులు



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూన్ 1 :**రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటే షన్ కార్డులు అందిస్తామని మంత్రి పార్థసారథి చెప్పారు. 2014లో సీఎం చంద్రబాబు హయం లో 21వేల అక్రిడిటేషన్ కార్డులు అందిస్తే, గత ప్రభుత్వం కేవలం 12 వేలు మాత్రమే ఇచ్చిందని మంత్రి చెప్పారు. అర్హులైన అందరికీ అక్రిడిటే షన్లు ఇవ్వాలనే ఉద్దేశంతో మంత్రివర్గ ఉపసం ఘాన్ని కూడా ప్రభుత్వం నియమించిందని, పూర్తిగా అధ్యాయనం చేసిన తరువాత ఈ క్యాబినెట్ లో గానీ, వచ్చే క్యాబినెట్ లోని చర్చించి వీల్కెనంత త్వరగా అర్హులైన జర్నలిస్టు లందరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు

# 1998-99 సంవత్సర పూర్వక విద్యార్థుల ఆత్మీయ సమావేశం.....



**నాతవరం పెన్ పవర్ (జూన్ 01)** మండల కేంద్రమైన నాతవరం గల హైస్కూల్ లో ఆదివారం 1998- 1999 వ సం"లో 10 వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తేదీ 01-06-2025 న హై స్కూల్ లో ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటలు వరకు పూర్వ విద్యార్థులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పూర్వ విద్యార్థులు సమావేశం లో అప్పటి రోజుల్లో చదువు చెప్పిన ఉపాధ్యాయులు బి.సహదేవుడు, సాయికుమార్, కామేశ్వరరావు, రవిశంకర్, కాలేపు రాజు,ప్రభావతి మేడం,పైల బాబు ,జాన శ్రీను,మిడతాన శ్రీరామమూర్తి , పారుపల్లి నూకరాజు ఉపాధ్యాయులను సత్కరించారు. ఉపాధ్యాయలు ఊరుతోను పాఠశాల తోను ఆ నాటి జ్ఞాపకాలను అనుభవాలను అందరితో పంచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని కిరణ్, చిన్ని, గోపి, శ్రీను,వెంకటరమణ, లచ్చుబాబు,బాబ్జీ మరియు ఇతర ముఖ్య సభ్యులు నిర్వహించారు.

# డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం గారు





**హుకుంపేట పెన్ పవర్ జూన్1** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం అరకు నియోజకవర్గం,హుకుంపేట మండలం,మఠం గ్రామ పంచాయితీలో,జంకరా వలస గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులు అక్షరాల 6 లక్షల రూపాయలతో నూతన డ్రైనేజ్ పనులకు స్థానిక నాయకులతో కలిసి అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ముందుగా ఎమ్మెల్యే కు స్థానిక నాయకులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికి దుస్సాల్వతో సన్మానం చేశారు. అనంతరం అయన గ్రామంలో కొలువు అయినా అమ్మవారిని దర్శించుకొని ప్రతేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. డ్రైనేజ్ నిర్మాణ పనులు ఎలాంటి నాణ్యత లోపం లేకుండా వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హుకుంపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కూడ రాజబాబు. వైసీపీ అల్లూరి సీతారామరాజు జిల్లా ఉపాధ్యక్షులు బత్తిరి రవిప్రసాద్ వైసిపి హుకుంపేట మండల పార్టీ అధ్యక్షుడు పాంగి అనిల్ మఠం గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి శాంతికుమారి.

హుకుంపేట గ్రామపంచాయతీ సర్పంచ్ సమిడ వెంకట పూర్ణిమ. మండల ఉపాధ్యక్షులు,వెంకటరావు నాయకులు,సూరిబాబు గారు,శివాజీ. తదితరులు పాల్గొన్నారు.

# డీ ఆర్ డిపోల ప్రారంభోత్సవంలో కూటమి నాయకులకు పరాభవం.

- ఆగ్రహించిన కూటమి నాయకులు



**చింతపల్లి పెన్ పవర్ జూన్ 1:-** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరచేందుకు నిర్ణయించుకున్న గిరిజన సహకార సంస్థ డి ఆర్ డిపోల ద్వారా పంపిణీ చేయనున్న నిత్యవసర సరుకుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులకు పరాభవం కలిగింది. మండల కేంద్రంలోని డిఆర్ డిపో ప్రారంభోత్సవ సమయంలో ముందుగా కొంతమంది నాయకులకు మాత్రమే సమాచారం అందించిన జిసిసి ఉద్యోగులు పీసా కమిటీ మండల అధ్యక్షుడు దూరి రామకృష్ణ, తెదేపా అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు తదితరులకు ఆలస్యంగా సమాచారం అందించి వారు రావడం ఆలస్యం అయిందని అనే నెపంతో కొంతమంది కూటమి నాయకులు, ఇతరులతో ప్రారంభోత్సవం నిర్వహించడంతో రామకృష్ణ, నాగభూషణం, ఆనందరావులు అధికార తెదేపాలో గుర్తింపు ఉన్న హోదా కలిగిన తమను ఆలస్యంగా ఆహ్వానించి తాము హాజరు కాకుండానే ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పూర్తిచేసి తమను పరాభవించారని ఆగ్రహించారు. ఈ విషయంపై కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తానని పీసా కమిటీ మండల అధ్యక్షుడు దూరి రామకృష్ణ హెచ్చరించారు. ఈ సందర్భంగా జిసిసి డివిజనల్ మేనేజర్ బుక్కా వెంకటేష్, మేనేజర్ సుగునాదం లు మాట్లాడుతూ బదిలీపై నూతనంగా వచ్చిన తమకు స్థానికంగా ఉన్న కూటమి నాయకుల గురించి పూర్తి అవగాహన లేకపోవడం వలన పొరపాటు జరిగిందని ఇకమీదట ఇటువంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా చూసుకుంటామని వారు హామీ ఇచ్చారు.

# జర్రెల,మొండిగడ్డ,వంచుల పంచాయితీలకు జనసేన పార్టీ నూతన కమిటీల ఎన్నిక





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్1:**అరకు పార్లమెంట్ జనసేన పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య ఆదేశాల మేరకు, పాడేరు నియోజకవర్గం కోర్ కమిటీ సభ్యులు గొర్లె వీరవెంకట్, కొయ్యం బాలరాజు ఆధ్వర్యంలో గూడెం కొత్తవీధి మండలంలోని మూడు పంచాయితీలకు జనసేన పార్టీ నూతన కమిటీలను ఏర్పాటు చేశారు. జర్రెల పంచాయితీకి: అధ్యక్షుడు చిక్కుడు అశోక్, ఉపాధ్యక్షుడు మణుగూరు ప్రసాద్,కార్యదర్శి పొత్తూరూ వెంకటేష్,సోషల్ మీడియా ఇన్చార్జ్ పాంగి చంటిబాబు.

మొండిగడ్డ పంచాయితీకి అధ్యక్షుడు ఊలం నరేంద్ర,ఉపాధ్యక్షుడు కూసంగి వీరబాబు,కార్యదర్శి గబులంగి బాలకృష్ణ,వంచుల పంచాయితీకి అధ్యక్షుడు కూడా మధు కుమార్,ఉపాధ్యక్షుడు గుండ్ల రఘువంశి,కార్యదర్శి పాంగి శ్రీను,మహిళా అధ్యక్షురాలు: బూడిద విజయ కుమారి,సోషల్ మీడియా ఇన్చార్జ్ అరడ కోటేశ్వరరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గొర్లె వీరవెంకట్ మాట్లాడుతూ, "గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి ఈ కమిటీలు ఉపయోగపడతాయని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన విజయానికి వీరు కృషి చేయాలని" పేర్కొన్నారు. గ్రామాలలోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నూతన నాయకులు ముందుకు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాంగి వంశీకృష్ణ (పెదవలస సర్పంచ్), జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోత్తూరు విష్ణుమూర్తి, చిన్న శ్రీను, నరేంద్ర, మూర్ల రాజారావు, బి. రామారావు, ఎస్. బాలు, పి. సుమన్, కే. రంగారావు, బి. శంకర్, బి. పద్మాకర్, పి. లక్ష్మణ్, జి. నాగు, విష్ణు, కె. నాగరాజు, సతీష్, సాయిరాజ్ తదితర యువత పాల్గొన్నారు.

# చోడవరం ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు చేతుల మీదగా నూతన రేషన్ డిపో పునః ప్రారంభించారు





**చోడవరం పెన్ పవర్ జూన్ 01:**చోడవరం పంచాయతీ పరిధిలో రేవళ్లు లో ఈ కార్యక్రమం జరిగింది, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాలు మేరకు రాష్ట్రమంతా రేషన్ డిపోలు పునః ప్రారంభించారు. గత ప్రభుత్వంలో రేషన్ సరుకులు వ్యాన్ల ద్వారా ఇచ్చేవారని దానివల్ల చాలామంది ఇబ్బంది పడే వారిని ఈ పథకానికి స్వస్తి పలికి యధావిధిగా పాత డిపో వద్దనే రేషన్ ఇవ్వాలని కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో షుగర్ ఫ్యాక్టరీ మాజీ చైర్మన్ గునూరు మల్లు నాయుడు , చోడవరం ఎం ఆర్ ఓ రామారావు , జనసేన నాయకులు సిరిపురప్ రమేశ్, దేవరపల్లి వెంకటప్పారావు, సకురు కోటేశ్వరరావు, వేచలపు అప్పలనాయుడు, గుమ్మాల సత్తిబాబు, వార్డు మెంబర్ సంతోష్, పప్పు శ్రీను, మల్లిబాబు, విసు మరియు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# అనకాపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు మాడుగుల మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న బైలపూడి ఎంపిటిసి



**చోడవరం పెన్ పవర్ జూన్ 01:**మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యేని బైలపూడి ఎంపిటీసీ గాడి ప్రసాద్ శాలువా కప్పి,పూల బొకేతో సత్కరించారు ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గున్నారు

# తిరుమలపై రోజూ విషం చిమ్ముతూ !



**పేటిఎం బ్యాచ్ ద్వారా కుట్రలు అమలు చేస్తుందని**

**టీడీపీ సిద్ధాంతాలను ఆవిష్కరించిన మహానాడు !**

**వైసీపీ డిఎన్ఏ లో క్రిమినల్ అండ్ కాన్ఫరెన్స్ ఐడియాలజీ ని ఆవిష్కరించిన 4 ఘటనలు !**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 1 :**తెలుగు దేశం తమ పార్టీ సిద్ధాంతాలకు నూతనత్వం ఇచ్చి ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు చేస్తున్న ప్రయత్నాలు కడప మహానాడులో ఆవిష్కృతం అయ్యాయని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ తెలిపారు. 6 శాసనాల ద్వారా పార్టీ భవిష్యత్ ఆలోచనలు, ప్రణాళికలు ప్రజలకు టీడీపీ వివరించింది అని పేర్కొన్నారు. ఇదే సమయం లో రాష్ట్రంలో నాలుగు చోట్ల జరిగిన వేరువేరు ఘటనలు వైసీపీ రాక్షస సిద్ధాంతాన్ని, వారి డి.న్ ఎ. లో ఉన్న క్రిమినల్ అండ్ కాన్ఫరెన్స్ ఐడియా లజీ ని ఆవిష్కృతం చేస్తున్నాయని ఆరోపించారు. తెనాలి లో పోలీస్ ట్రీట్మెంట్ కు గురైన రౌడీ షీటర్లకు, గంజాయి బ్యాచ్ కు కులంరంగు పులిమి దాని నుంచి సమాజానికి తప్పుడు సమాచారం పంపే ప్రయత్నాన్ని సాక్షి ద్వారా, ఇతర సోషల్ మీడియా వేదికల ద్వారా వైసీపీ గట్టి ప్రయత్నమే చేసిందని విమర్శించారు. అయితే ఈ ఘటనలో ఒక్కొక్కరిపై ఉన్న 9 కేసులు, వారి నేరచరిత్ర, వాస్తవాలు బయటకు రావడంతో వైసీపీ నీచ రాజకీయం తేటతెల్లం అయ్యింది. అధికారంలో ఉన్నప్పుడు పరమ పుణ్యక్షేత్రమైన తిరుమలలో అనేక అపచారా లకు వైకాపా పాల్పడింది అని తెలిపారు. అయితే అధికారం పోయిన తరవాత కూడా తన తీరు మార్చుకాకుండా తిరుమలపై రోజూ విషం చిమ్ముతూ పేటిఎం బ్యాచ్ ద్వారా కుట్రలు అమలు చేస్తుందని , నిన్న తిరుమల క్యూ లైన్ లో టీటీడీకీ వ్యతిరేకంగా కాకినాడ వైసీపీ నాయకుడు బి అచ్చారావు నినాదాలు చేశారని పేర్కొన్నారు. ఇది పక్కా ప్రణాళిక ప్రకారం జరిగిందని తెలుస్తోంది తెలిపారు. వైసీపీ కార్యకర్తల ఆలోచన గాని, వారి నాయకత్వం పోకడలు గాని ఏమాత్రం మారలేదు. నిన్న మాజీ మంత్రి జోగి రమేష్ కుమారుడి వివాహ వేడుక సందర్భంగా ఇబ్రహీం పట్నంలో వారి సైకోతనం మరో సారి సమాజం చూసింది. అటుగా సైకిల్ తొక్కుకుంటూ వెళుతున్న పిల్లాడి నుంచి ఆ సైకిల్ లాక్కుని దానిపై వైసీపీ కార్యకర్తలు వారి వికృత రూపాన్ని ప్రదర్శించా రు. సైకిల్ ను గాల్లో తిప్పి, నేల కేసి కొట్టి, కాళ్లతో తన్ని పైశాచిక ఆనందం పొందారు. తన సైకిల్ పాడుచేయవద్దని చిన్నపిల్లాడు ఏడుస్తూ వేడుకున్నా ఆ మూక ఆగలేదు. ఇది చిన్న ఘటన కాదు. అత్యుత్సాహంతో చేసిన పని కూడా కాదు. ఇది ఆ పార్టీ నేతల, కార్యకర్తల మనస్థత్వాన్ని చాటిచెపుతోంది. వారి ఆలోచనా విధానాలను ఆవిష్కరిస్తోంది. టెన్త్ పేపర్ల రీవాల్యుయేషన్ పై వైసిపి అనవసర రాద్ధాంతం చేస్తోంది. నారా లోకేష్ ను మంత్రిత్వ శాఖపై బురదజల్లే క్రమంలో చివరికి విద్యార్థులనూ పణంగా పెడుతోంది. టెన్త్ ఫలితాలు విడుదల య్యాక కొన్ని పేపర్లలో తమకు తమకు సరిగా మార్కులు రాలేదు అని భావించినప్పుడు రీకౌంటింగ్, రీవెరిఫిషన్ కు కోరడం ఎప్పటినుంచో సహజంగా జరిగే ప్రక్రియ. గత నాలుగేళ్లలో రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోరిన విద్యార్థులు, ఆయా పేపర్లలో జరిగిన మార్పులను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతోంది. రీకౌంటింగ్/రీవెరిఫికేషన్ కోసం 2022లో 41,694 దరఖా స్తులు రాగా, అందులో 8,235 స్క్రిప్టులు (20శాతం), 2023లో 61,887 దరఖాస్తులు రాగా, అందులో 10,987 స్క్రిప్టులు (18శాతం), 2024లో 55,930 దరఖాస్తులు రాగా, 9,231 (17శాతం), 2025లో 66,363 దరఖాస్తులు రాగా, 11,175 (18శాతం) స్క్రిప్టులకు సంబంధించి మార్కుల్లో మార్పులు రాగా, వాటిని సరిచేయడం జరిగింది. ఈ ఏడాది ఎస్ఎస్ సి పబ్లిక్ పరీక్షలకు 6,14,459మంది విద్యార్థులు హాజరుకాగా, 34,709మంది విద్యార్థులు 66,363 పేపర్ల రీకౌంటింగ్/రీ వెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 10,159 మంది విద్యార్థులకు సంబంధించి 11,175 స్క్రిప్టుల్లో మార్కుల తేడాలను గమనించి సరిచేయడం జరిగింది. ఈ ఏడాది మొత్తం మూల్యాంకన జరిగిన స్క్రిప్టుల్లో వ్యత్యాసం గుర్తించింది 0.0006 శాతం స్క్రిప్టుల్లో మాత్రమే. ఇది సాధారణ అంశమే. అయితే లోకేష్ పనితీరుపై తప్పుడు ప్రచారం ద్వారా లబ్ది అనేది వారి అంతిమ లక్ష్యం. ఇది వాస్తవం కాగా..దీన్ని అడ్డుపెట్టుకుని విద్యార్థులకు దారుణ అన్యాయం అని అందరి నీ కన్ ఫ్యూజన్ లోకి నెట్టే కుట్ర అమలు చేస్తోం ది. తన రాజకీయ ప్రయోజనాల కోసం ఏకంగా లక్షల మంది విద్యార్థులను మనసుల్లో అనుమా నాలు నాటి వికృత చర్యలకు పాల్పడుతోంది.

ఈ నాలుగు ఘటనలు మనం లోతుగా పరిశీలి స్తే. వారి పోకడలు మరింత బాగా అర్థం చేసు కోవచ్చు. అందుకే అంతా వైసీపీ కుట్రలు, ఆలోచ నలు, రాజకీయ పోకడలు, ఫేక్ ప్రచారాలు, క్రిమి నల్ ఐడియాలజీని అర్థంచేసుకోవాల్సిన అవస రం ఉంది. దానికి అనుగుణంగా అనునిత్యం అప్రమత్తంగా ఉండి వారిని ఎండగట్టాలి.

# పాత పద్ధతిలో నిత్యవసర సరుకులు రేషన్ డిపోలు ద్వారా పంపిణీ

- 87వ వార్డ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం



**గాజువాక పెన్ పవర్, జూన్ 01:**రేషన్ దుకాణాల వద్దే నిత్యావసర సరుకులు పంపిణీ ప్రారంభించడం శుభ సూచకమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం అన్నారు. ఈ సందర్భంగా వార్డులో ఏడు రేషన్ డిపోల వద్ద నిత్యవసర సరుకులు పంపిణీ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మంచి పాలన లో భాగంగా పాత పద్ధతిలోనే నిత్యావసర సరుకులు రేషన్ దుకాణాల వద్దే పంపిణీ చేయడం జరుగుతుంది అని, ప్రజలు ఇబ్బంది పడకుండా రేషన్ డీలర్లు రోజుకి ఎనిమిది గంటలు 1 నుండీ 15 తారీకు నెలలో పదిహేను రోజులు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ సౌకర్యాన్ని అందరూ వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు విజయరామరాజు, బిజెపి కో కన్వీనర్ లక్కరాజు సోమరాజు, జనసేన వార్డు అధ్యక్షులు సిరసుపల్లి కనకరాజు, మాజీ హాస్పిటల్ చైర్మన్ రాజన్ రాజు, బిజెపి వార్డు అధ్యక్షులు అగ్గాల సురేష్, వర్రే రాంబాబు, డివి అప్పారావు, పావడ రమణమూర్తి, బొడ్డేటి సత్తిబాబు. ఆనంద్ కుమార్, జీవి రమణ, దుగ్గపు రాజేంద్ర. పోతల కృష్ణ. బోండా పైడిరాజు. డి వి సూరిబాబు, బొడ్డా సన్యాసి,కర్రి నరసింగరావు, జాన్ రమేష్, కర్రి కృష్ణ. ఏటీఎం మూర్తి, దాలయ్య, బంటు వీర్రాజు. గణేష్ నగర్ వెంకటేశ్వర్లు. శివయ్య. బొడ్డేటి దేముడు. రేషన్ డిపో డీలర్లు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాతవరం లో ఘనంగా చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకులు పునః ప్రారంభం....







**నాతవరం,వాయిస్ టుడే (జూన్ 1)** పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ సరుకుల చౌక ధరల దుకాణాలు గత ప్రభుత్వంలో మూసేసి ఇంటింటికి అందిస్తాం అని రూ.1600 కోట్లతో వాహనాలు కొనుగోలు చేసి, ఇంటింటికి ఇవ్వడం మానేసి నెలలో 1-2 రోజులు మాత్రమే జంక్షన్లలో వాహనం నిలిపి ఇవ్వడంతో ఎంతోమంది పేదలకు ఆ సరుకులు అందక ఇబ్బందులుపడ్డారని జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజన్న వీర సూరి చంద్ర, తాండవ ప్రాజెక్టు చైర్మన్ కారక సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన నాతవరంలో గల నెంబర్ 14 వ చౌక ధరల దుకాణం తన ప్రారంభించి లబ్ధిదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక రోజువారీ పనులు మానుకొని, చిరుద్యోగాలకి సెలవు పెట్టుకోవాల్సి వచ్చేదని, మిగిలిన రేషన్ బియ్యం, సరుకులను అక్రమంగా తరలిస్తున్న విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపించడం జరిగిందని అన్నారు.వేలాది టన్నుల అక్రమ బియ్యాన్ని కాకినాడ, విశాఖ పోర్టుల్లో పట్టుకోవడం జరిగిందని వీటిని అరికట్టేందుకు,ప్రతీ పేద కుటుంబానికి రేషన్ సరుకులు అందించేందుకు ఇకపై ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు ఉదయం 8 గం.ల నుంచి 12 గం.ల వరకు అలాగే సాయంత్రం 4గం. ల నుండి 8 గం.ల వరకు రేషన్ డీలర్ల దుకాణాల వద్ద అందజేయడం జరుగుతుందని అన్నారు.దీని ద్వారా రద్దీని తగ్గించడమే కాకుండా,ప్రతీ ఒక్క కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అంతేకాకుండా దివ్యాంగులకు, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు అందించే సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పించిందని వారు తెలిపారు. ఈ సదుపాయాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జనారంజికంగా అమలవుతుందని ఆకాంక్షిస్తున్నామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ,ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి,జనసేన పార్టీ మండల నాయకులు పోలుపర్తి శ్రీనివాసరావు,మాజీ ఎంపీపీలు పారుపల్లికొండబాబు,నేతల విజయకుమార్, మండల తాసిల్దార్




ఏ.వేణుగోపాల్,మాజీ ఎంపీటీసీ అప్పిరెడ్డి మాణిక్యం, ఇటంశెట్టి చిట్టిసీతారాం, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు పైల సూరిబాబు,మండల తెలుగు యువత అధ్యక్షులు శెట్టి లోవ, టిడిపి గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు శెట్టి నానాజీ, పారుపల్లి దాసు, శెట్టి గోపి,పోలుపర్తి సూరిబాబు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చౌకధరల దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీపై హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజానీకం





**గాజువాక పెన్ పవర్, జూన్ 01:**జీవీఎంసీ 66 వార్డులో చౌకధరల దుకాణాలు297,300,301,600 లో నిత్యవసర సరుకులు పంపిణీని 66 వార్డు మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ, వార్డ్ అధ్యక్షుడు గోమాడ వాసు, జనసేన నాయకుడు గంధం వెంకట్రావు ఘనంగా ప్రారంభించారు .

గత ప్రభుత్వం వైఫల్యాలతో వ్యవస్థలను విచ్ఛిన్నం చేసే పద్ధతిని సరి చేసే పనిలో టిడిపి ముందు ఉంటుందని, నాయకులు ఉదహరించారు. వ్యవస్థలో ఉన్న లోపాలను అవినీతిని ఎండగట్టడమే టిడిపి లక్ష్యం అని , గత ప్రభుత్వం చేస్తున్న దుబారా ఖర్చులు లను తగ్గిస్తూ ప్రజలకు నేరుగా సంక్షేమ ఫలాలు అందే విధంగా అధికారులు పర్యవేక్షణ నిత్యం ఉండే విధంగా చర్యలు చేపడుతుందని అన్నారు రేషన్ డిపోల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ ప్రతినెల ఒకటో తారీకు నుండి 15 తారీకు వరకు నిరాటంకంగా పంపిణీ చేస్తారని ,దీని ద్వారా ఎం డి యు వ్యవస్థ ద్వారా అయినా దుబారా ఖర్చులు తగ్గించడమే కాకుండా పారదర్శకంగా నిత్యావసర సరుకులు లబ్ధిదారులకు అందజేయాలని లక్ష్యంతో టిడిపి అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయానికి పలువురు మేధావులు ,రాజకీయ పండితులు హర్షం వ్యక్తం చేశారు. .డీలర్లు ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా నిత్యావసర సరుకులు ప్రభుత్వం నిర్దేశించిన ధరలలో ఖచ్చితమైన తూకం తో సరుకులను పంపిణీ చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని డీలర్లను కోరారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరకుండా ప్రవర్తించిన డీలర్లపై కఠిన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు.

కార్యక్రమంలో తెలుగుదేశం , జనసేన, బిజెపి పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు, అధిక సంఖ్యలో ప్రజలు , రేషన్ డిపో డీలర్లు పాల్గొన్నారు.

## వృద్ధులకు వికలాంగులకు ఇంటివద్దకే నిత్యవసర వస్తువులు.





**గుమ్మలక్ష్మీపురం జూన్ 01 పెన్ పవర్.** పౌర సరఫరాల సమస్త ఆధ్వర్యంలో వృద్ధులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తున్న. ప్రభుత్వ విప్.

గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలోని. గుమ్మలక్ష్మీపురం మరియు ఎల్విన్ పేట వద్ద పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల పంపిణీ పథకాన్ని రేషన్ డిపోల వద్ద ఆదివారం నాడు ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. 65 సంవత్సరాలు దాటిన వృద్ధులు, వికలాంగులకు. గ్రామీణ బ్యాంకు విధికి చెందిన పోరాట సరోజిని, బొత్తాడ చంద్రమ్మ, చింతల దాసరి పారమ్మ, మరియు ఎల్విన్ పేటకు చెందిన పోలం కాలనీ వాస్తవ్యులు మండల పద్మ, ఏనుగుల వెంకటేష్.వారి ఇళ్ల వద్దకు వెళ్లి రేషన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శన్ రావు, ఆర్ ఐ శేఖర్, నాయకులు చిన్న, విప్లవకుమార్, రాజేష్, రామారావు, దొరబాబు, రాజేష్, మన్మధ, సేల్స్ మేన్:- సన్యాసిరావు, శ్రావణ్, వీఆర్వోలు. తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డిపో వద్ద నిత్యవసర సరుకులు ప్రారంభించిన స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్..........



**నాతవరం పెన్ పవర్ (జూన్ 01):** ఆదివారం మండలంలో గల గును పూడి గ్రామంలో గల డిపోవద్ద రేషన్ సరుకులును ఏపీ స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా మరిడియ్య మాట్లాడుతూ నేటినుండి ప్రతి లబ్ధిదారులు చౌక ధరల డిపో దగ్గర సరుకులు తీసుకోవాలని సూచించారు ఎవరో కూడా బియ్యాన్ని నల్ల బజారు దళారులకు విక్రయించొద్దాని సూచించారు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు అందరూ వినియోగించుకోవాలని అలాగే డీలర్లు కూడా సహకరించాలని కోరారు.డీలర్లు ఇకపై తప్పు చేస్తే ఖటిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రానున్న రోజుల్లో చౌక ధరలు సరుకులు అన్ని గతంలో లాగే రేషన్ డిపోలేనే అందించనున్నట్టు చెప్పారు.ఈ కార్యక్రమంలో గుణుపూడి గ్రామ టీడీపీ అధ్యక్షులు సుర్ల స్వామి నాయుడు,మాజీ టిడిపి పార్టీ అధ్యక్షులు పోలుపర్తి సాయి,నీటి సంఘం అధ్యక్షులు సబ్బవరపు దేముడు,గ్రామ సర్పంచ్ వేముల సూర్య నారాయణ ఎంపీటీసీ పోలుపర్తి వెంకట రమణ,బీజేపీ నాయకులు,జన సేన నాయకులు పాల్గొన్నారు.

## జలయోగా వలన శారీరక మరియు మానసిక ప్రశాంతత





- జల యోగా ప్రదర్శన యోగాంధ్ర 2025
- యోగా సాధనకు ముందుగా తల్లిదండ్రులు తమ చిన్నారులకు ఈత నేర్పించాల్సిన ఆవశ్యకత
- నీటిలో తేలుతూ ఆసనాలు వేసిన డాక్టర్ యార్లగడ్డ గీతా శ్రీకాంత్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూన్ 1 :** సంఘసేవకురాలు , పారిశ్రామిక వేత్త డా.యార్ల గడ్డ గీతాశ్రీకాంత్ జల యోగాలో భాగంగా వివిధ ఆసనాలు వేసి అబ్బురపరిచారు. ఆదివారం నగరంలోని స్ 3 స్పోర్ట్స్ ఏరిన లో ఆర్ట్ అఫ్ లివింగ్ మరియు విశాఖ డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ , ఆయుష్ వారి సంయుక్త సహకారంతో గంట పాటు జలయోగ ప్రదర్శన చేశారు. ఇందులో భాగంగా 30 రకాల ఆసనా లు వేసి సందర్శకులను అబ్బురపరిచారు.జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడు తూ జలయోగా వలన శారీరక మరియు మాన సిక ప్రశాంతత లభిస్తుందన్నారు. యోగా సాధ నకు ముందుగా తల్లిదండ్రులు తమ చిన్నారుల కు ఈత నేర్పించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ఎంతో మంది నీటిలో దిగి ప్రాణాలు కోల్పోతున్నారని, ఈత నేర్చుకోవడం వల్ల అటు వంటి వారిని కాపాడే శక్తి లభిస్తుందన్నారు.

హిమాలయ యోగి ప్రభాకర్ గురూజీ జలయో గా ఉపయోగాలు మరియు ప్లావని ప్రాణాయా మం గురించి వివరించారు.అనంతరం గీతా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచ యోగా దినోత్సవం ప్రారంబించిన తర్వా త జలయోగా పై దృష్టి సారించానన్నారు. 30 ఏళ్ల వయసులో తన కుమార్తెకు స్విమ్మింగ్ నేర్పించే క్రమంలో తను కూడా నేర్చుకున్నా నన్నారు. యోగా ప్రదర్శన అందరూ చేస్తుంటా రని, విభిన్నంగా చేయాలనే సంకల్పంతో యోగ దినోత్సవం ని స్ఫూర్తిగా తీసుకొని జలయోగ సాధన 2015 లో ఆరంభించానన్నారు. పదేళ్ల క్రితం వెన్నెముకకు శస్త్రచికిత్స జరిగిందని, ఇక నడవలేవని వైద్యులు సూచించారన్నారు. తర్వాత కూడా పలు శస్త్రచికిత్సలు జరిగా యని, కోవిడ్ రెండో దశలో 90 శాతం శ్వాసనా ళాలు దెబ్బతిన్నాయని, ఇక బతకడం కష్టమని వైద్యులు చేతులెత్తేశారన్నారు. దృఢమైన సంకల్పం, జలయోగ సాధన ద్వారా రోగనిరోధక శక్తి కలిగి ఉండడంతో పూర్తిగా కోలుకొని ఆరోగ్యంగా ఉన్నానన్నారు. తన శరీర బరువు తొంబై కిలోలు పైగా ఉన్నా నీటిలో తేలియాడు తూ అసనాలు వేయడం వల్ల బరువు తెలియద న్నారు. జలయోగ సాధనకు వయసు, బరువు తో సంబంధం లేదన్నారు. 2019 లో నాందేడ్లో జరిగిన జాతీయ మాస్టర్స్ స్విమ్మింగ్ చాంపియ న్షిప్లో ఈ జలయోగ ప్రదర్శన చేయడం ద్వారా జాతీయ మాస్టర్స్ స్విమ్మింగ్ సంఘం నుంచి అవార్డు కూడా అందుకోవడం చాలా సంతోషా న్నిచ్చిందని ఆమె పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం లో ఆర్ట్ అఫ్ లివింగ్ సభ్యులు సూర్య నమస్కార ప్రదర్శన చేశారు. పిల్లలు మేధా యోగ , ఇంట్యూషన్ డెమో నిర్వహిం చారు. మేధా యోగ సాధన వల్ల పిల్లలు అత్యం త ప్రతిభావంతులుగా ఎదుగుతారని సీనియర్ టీచర్స్ అరుణ కుమారి రాణి వ్యక్తపరిచా రు కార్యక్రమం లో ఆయుష్ ఆర్ డి డి శ్రీమతి ఝాన్సీ ,సుమ ,డి స్ డి ఓ జూన్, శంకర్నారా యణ , ఆలపాటి శ్రీనివాస్ , శ్రీకాంత్ , ఇందిరాదే వి , ఆర్ట్ అఫ్ లివింగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ

**డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్**

**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, జూన్ 1 :**రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు,జూన్ 4న వెన్నుపోటు దినం కార్యక్రమం సందర్భంగా వైస్సార్సీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు కేకే రాజు ఆదేశాలతో 46 వార్డు కైలసపురంలో వై ఎస్ ఆర్ పార్టీ కార్యాలయం లో ఆదివారం వెన్నుపోటు కార్యక్రమం పోస్టర్ ను జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ విడుదల చేశారు. అనంతరం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కుటమి ప్రభుత్వం వచ్చి సుమారు ఏడాది సంవత్సరం అయినా ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కటీ కూడా నెర వేర్చకుండా మభ్యపెట్టి,మాయ చేసి, ప్రజలను మోసం చేస్తున్న కుటమి ప్రభుత్వా నికి , మంచి గుణపాఠం ప్రభుత్వానికి చెప్పాలని అన్నారు. ప్రభుత్వ పాలన సంవత్సరం గడుస్తున్న సంద ర్భంగా, 4 వ తేదీన వెన్నుపోటు దినము అనే కార్యక్రమం, మాజి ముఖ్యమంత్రి వైెస్ జగన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చాని, ఈ మేరకు మనమందరం కలిసికట్టుగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వార్డులో కార్యకర్త లకు, ప్రజలకు ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు,ఏడాది పాలనలో ఓటు వేసిన ప్రజలకు చంద్రబాబు ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని, ఏ ఒక్క హామీని అమలు చేయా లేదని విమర్శించారు. ఈ మేరకు అధికారులకు వవినతిపత్రాలు ఇవ్వనున్నట్టు తెలిపారు ఈ నిరసన లో చంద్రబాబు కళ్ళు తెరిపిస్తామని వివరించారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కో ఆప్షన్ నెంబర్ సేనాపతి అప్పారావు, బి గోవిందరాజు, కె. చిన్నా దూది నరసింహారావు, సోమ నాయుడు, కోట రామారావు, ఎన్. ఈశ్వరరావు, కే శ్రీను, ఎన్వి రమణ, బోట్ట రాజు, జి అప్పారావు, దుర్గా భవాని, కె ఈశ్వరావు, అప్పల రెడ్డి, నారాయ ణరెడ్డి, విజయలక్ష్మి, దేవి, కార్యకర్తలు పాల్గొన్నారు



## భీమిలి నియోజకవర్గ 5,6,7,8,98 వార్డులు

ముఖ్య నాయకులతో భేటీ అయిన భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త చిన్న శ్రీను



**బిమిలి, పెన్ పవర్, జూన్ 1:**భీమిలి నియోజకవర్గం ఎండాడలో విశాఖప ట్నం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో 5,6,7,8,98 వార్డులు ముఖ్య నాయకులతో సమావేశం నిర్వ హించిన విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన, వైఎస్ఆర్సిపి విజయనగరం జిల్లా పార్టీ అధ్య క్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వ యకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)

ఈ సమావేశంలో చిన్న శ్రీను మాట్లాడుతూ రాజ కీయంలో ఎన్నో ఒడిదుడుకులు ఉంటాయని గెలుపు ఓటములు సహజమని నేను అధికారం చూశాను ప్రతిపక్షాన్ని చూసాను అధికారం ఉన్న ప్పుడు ప్రజలతో కలిసి పనిచేశాను ప్రతిపక్షంలో ప్రజల కోసం పనిచేస్తున్నాను ఇలా అందరూ అలవర్చుకోవాలని తెలియజేశారు.పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్త బాగోగులు చూసుకుంటామ ని కష్టాల్లో ఉంటే వారిని ఆదుకుంటామని కాపా డుకుంటామని తెలియజేశారు..కార్యకర్తలే పార్టీకి వెన్నుముకల పని చేయాలని భవిష్య త్తులో ప్రభుత్వంలోకి వస్తే కార్య కర్తలకు తగిన ప్రాధాన్యత ఉంటుందని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు అలాగే జూన్ 4వ తారీఖున భీమిలి లో జరగబోయే వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు అనంతరం వెన్నుపోటు పోస్టర్ను ఆవిష్కరిం చారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతున్న హనుమంతరావు ఏపీ నగ రాల కార్పొరేషన్ మాజీ చైర్మన్ పోతిన శ్రీనివాస్ రావు, వార్డుల అధ్యక్షులు బొట్ట అప్పలరాజు, గుడ్ల పోలిరెడ్డి చెన్నా దాస్, మాజీ స్టేట్ డైరెక్టర్ బిందాలం పద్మావతి , విశాఖపట్నం జిల్లా మహి ళా విభాగం జనరల్ సెక్రెటరీ చెరుకూరి రజిని, పిల్లా సూరిబాబు, పిల్ల కృష్ణమూర్తి పాత్రుడు కుడితే రామారావు ,5,6,7,8,98 వార్డు లు, కార్పొరేషన్ అభ్యర్థులు,వార్డ్ అధ్యక్షులు, వార్డు ప్రధాన కార్యదర్శిలు, వార్డు కార్యదర్శి లు,మహి ళా విభాగ నాయకులు,ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజనప్రాంతంలో ఎండియు వ్యవస్థ రద్దు చేయవద్దు

- ఎం డి యు వ్యవస్థ కొనసాగింపుకు పునరాలోచన చేయండి.
- చింతపల్లిసర్పంచ్ ఫోరం మండల అధ్యక్షురాలు పుష్పలత.



**చింతపల్లి పెన్ పవర్ జూన్ 1:-** కూటమి పార్టీలు ఇచ్చిన హామీలను విస్మరించి వైకాపా ప్రభుత్వంలో రేషన్ లబ్ధిదారుల సౌకర్యార్థం తీసుకువచ్చి అమలు పరచిన ఎం డీ యు ల వ్యవస్థను నీరుగార్చి రేషన్ లబ్ధిదారులను ఇబ్బంది పెట్టే విధానానికి కూటమి ప్రభుత్వం తెర తీయడం బాధాకరమని చింతపల్లి మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ గిరిజన సహకార సంస్థ లో డీ ఆర్ డిపోల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీలో ఆనాడు అనేక అవకతవకలు చోటు చేసుకునేవన్నారు. అటువంటి పరిస్థితిని చక్కదిద్ది రేషన్ లబ్ధిదారులకు పారదర్శకంగా నేరుగా ఇంటికే రేషన్ అందించే విధానాన్ని వైకాపా ప్రభుత్వం తీసుకు రావడమే గాక, ఆ విధానం ద్వారా ప్రజల మన్ననలు పొందిందన్నారు. దాన్ని చూసిన కూటమి ప్రభుత్వం కేవలం వైకాపా తీసుకువచ్చిన ఆ పథకాన్ని నీరుగార్చేందుకే యం డీ యు వ్యవస్థ ను రద్దు చేసి పాత విధానంలో డీ ఆర్ డిపోల వ్యవస్థ ను తెర మీదకు తీసుకు వచ్చిందని ఆరోపించారు. ఈ విధానం వలన రేషన్ లబ్ధిదారులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎం డి యు వ్యవస్థ ద్వారా ఇంటింటికి రేషన్ అందించడం వలన గడచిన ఐదేళ్లలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదన్నారు. అటువంటి వ్యవస్థను తొలగించి పాత విధానంలో డి ఆర్ డిపోల ద్వారా సరుకులు అందించడం వలన వృద్ధులు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులైన అనేకమంది రేషన్ లబ్ధిదారులు రేషన్ పొందే భాగ్యానికి దూరం అవుతారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మన్య ప్రాంతంలో డి ఆర్ డిపోలకు కిలోమీటర్ల దూరం వెళ్లవలసిన పరిస్థితులు ఉన్నాయని, అటువంటి చోట ఈ విధానం మరింత ఇబ్బందులు కలిగిస్తుందని, వర్షాకాలంలో అయితే వాగులు వంకలు దాటవలసిన పరిస్థితులు ఉన్నాయని, ఇటువంటి వాటిని దృష్టిలో పెట్టుకుని మన్య ప్రాంతంలో ఎండియు వ్యవస్థ ద్వారానే నిత్యవసర సరుకులు పంపిణీ చేసేందుకు కూటమి ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఆమె కోరారు.

# ఆ పదానికి పేటెంట్ చంద్రబాబే

**శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ**

**విశాఖపట్నం: పెన్ పవర్,** కూటమి ప్రభుత్వ వంచనకు పాల్పడిందని.. సూపర్ సిక్స్ హామీలతో ప్రజలను మోసం చేశారంటూ శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. వెన్నుపోటు దినం పోస్టర్‌ను ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గొల్ల బాబురావు, ఎమ్మెల్సీలు వరుదు కళ్యాణి, పండుల రవీంద్రబాబు, జిల్లా అధ్యక్షుడు కేకే రాజు, నియోజకవర్గ సమన్వయకర్తలు, కార్పొరేటర్లు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. వైయస్ జగన్ ఆదేశాలు మేరకు 175 నియోజక వర్గాల్లో 'వెన్నుపోటు దినం' పాటిస్తున్నామన్నారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదు. ఏడాదిలో వైఎస్ జగన్ 80 శాతం హామీలను అమలు చేశారు. జూన్ 4న జిల్లా పరిషత్ నుంచి ర్యాలీగా బయలుదేరి కలెక్టర్ కు వినతి పత్రం సమర్పిస్తాము" అని బొత్స పేర్కొన్నారు.

అన్నమయ్య జిల్లా: వెన్నుపోటుకు చంద్రబాబు పేటెంట్ అని.. కూటమి సర్కార్.. మోసాలకు, అరాచకాలకు నిరసనగా జూన్ 4న రాజంపేట వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో 'వెన్నుపోటు దినం' నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే అకేపాటి అమరనాథ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జూన్ 4వ తేదీన చేపట్టే వెన్నుపోటు దినం పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు.

వైయస్ఆర్ జిల్లా: పులివెందులలోని వైఎస్ జగన్ క్యాంపు కార్యాలయంలో 'వెన్నుపోటు దినం' పోస్టర్‌ను వైయస్ఆర్ సీపీ నేత వైయస్ మనోహర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ నెల 4వ తేదీన చంద్రబాబు ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా చేపడుతున్న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

అనంతపురం: మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు మోసకారి అంటూ దుయ్యబట్టారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని.. సంపద సృష్టిస్తానన్న చంద్రబాబు.. హామీలంటే ఇప్పుడు భయమంటున్నారు. సూపర్ సిక్స్ హామీలను ఎందుకు చేయలేదో చంద్రబాబు చెప్పాలి. చంద్రబాబు మోసాలకు వ్యతిరేకంగా ఈనెల 4వ తేదీన వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నాం. వైఎస్సార్‌సీపీ నిరసన ప్రదర్శన ను విజయవంతం చేయాలని తోపుదుర్తి పిలుపునిచ్చారు

కృష్ణా జిల్లా: 4న చేపట్టే 'వెన్నుపోటు దినం' నిరసన కార్యక్రమ పోస్టర్‌ను కానూరు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆ పార్టీ నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెనమలూరు నియోజకవర్గం సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు వెన్నుపోటు పొడిచాడని.. అబద్దపు హామీలతో సీఎం అయ్యారంటూ మండిపడ్డారు.

"సూపర్ సిక్స్ పథకాలు ఏమయ్యాయి?. వెన్నుపోటుకి నిర్వచనం చంద్రబాబు. ఎన్టీఆర్ నుంచి పార్టీ లాక్కొని వెన్నుపోటు పొడిచాడు. అబద్దానికి నిలువెత్తు రూపం చంద్రబాబు. నిరసన కార్యక్రమం జయప్రదం చేయాలని పార్టీ నేతలకు దేశభక్తుని చక్రవర్తి పిలుపునిచ్చారు.

# వ్యక్తిగత సమాచారం గోప్యత పాటించాలి

- సైబరు మోసాలకు పాల్పడే మోసగాళ్ళపట్ల అప్రమత్తంగా వ్యవహరించండి
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం, జూన్ 1 :**ప్రజల అవగాహన లోపం కారణంగా ప్రజలు సైబరు మోసాలకు గురవుతున్నారని, ఇటువం టి సైబరు మోసగాళ్ళు, వారు చెప్పే మాయ మాటలు పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జూన్ 1న పిలుపునిచ్చారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, మాట్లాడుతూ - సైబరు మోసాల నియంత్రణలో వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగు వివరాలు, ఓ.టి.పి.లు, పాస్వర్డులు లాంటి అంశాలను హ్యాకర్లు లేదా సైబరు మోసగాళ్ళు దుర్వినియో గం చేసే అవకా శం ఉన్నందున, వాటి వివరాల ను ఎప్పుడు ఇతరులతో పంచుకోవద్దన్నారు. కొంతమంది మోసగాళ్ళు ఆరోగ్య బీమా సొమ్ము ను కాజేందుకు కొత్త పంధాలను అనుసరిస్తూ, మోసాలకు పాల్పడుతున్నారన్నారు. అనారోగ్య సమయా ల్లో ఆర్థిక రక్షణ పొందేందుకు చాలా మంది ఆరోగ్య బీమా ప్రీమియంలు చెల్లిస్తుంటా రు. ఈ తర హా ప్రీమియమ్స్ చెల్లించడం వలన అనుకోని పరిస్థితుల్లో పాలసీదారుడు ఆసుపత్రి లో చేరితే నిర్ణీత మొత్తం వరకూ బీమాసంస్థ భరిస్తుంద న్నారు. కానీ, కొంతమంది మోసగా ళ్ళు ఎలాంటి క్లెయిమ్స్ చేయని పాలసీదారుల ను లక్ష్యంగా చేసుకొని,మోసపూరితంగా క్లెయిమ్స్ చేయిం చి, బీమా పాలసీ నుండి డబ్బులు తీసుకుంటు న్నారన్నారు. చెల్లించిన బీమా ప్రీమియం వృధా అయిపోతుందని, ఎందుకు వదిలేయాలని చెబుతూ ముందుగా పాలసీదారులకు ఫోను చేసి, ఏదో ఒక విధంగా తాము క్లెయిమ్ చేస్తామని పాలసీదారులను ఒప్పిస్తారన్నారు. పాలసీదారుల వివరాలతో ఇతర వ్యక్తులను ఆసుపత్రిలోచేర్పించి, వారికి చికిత్స అందిస్తున్న ట్లుగా ఇతర ఆధారాలను సృష్టించి, బీమా సంస్థల నుండి డబ్బులను రాబట్టి,పరారవు తారన్నారు. పాలసీదారులకు నిజంగా ఆరోగ్య బీమా పాలసీ అవసరమై, ఆసుపత్రిలో చేరే సమయాల్లో వారికి అసలైన ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. ఇలాంటి పరిస్థితులు ఎవరికైనా ఎదురైతే వెంటనే బీమాసంస్థను సంప్రదించాలన్నారు. కావున, ప్రజలు అప్రమ త్తంగా వ్యవహరించాలని, మోసగాళ్ళ మాయ మాటలకు లొంగిపోవద్దన్నారు. అదేవిధంగా గుర్తు తెలియని లింకులు లేదా అప్లికేషన్లను క్లిక్ చేయవద్దని, ఎవరైనా వ్యక్తిగత సమాచాంను ఫోను ద్వారా అడిగితే ఇవ్వవద్దని, శంకాస్పద వెబ్ సైట్లను వినియోగించ వద్దని ప్రజలకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సూచించారు.ఎవరైనా సైబరు మోసానికి గురైతే సైబరు క్రైమ్ హెల్ప్ లైను 1980 అనే సైబరు క్రైం పోర్టల్లో ఫిర్యాదు చేయాలని ప్రజలకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పిలుపునిచ్చారు.

# పీఎం జన్ మన్ గృహాలకు బిల్లుల మంజూరులో జాప్యం







**గిరిజన లబ్ధిదారుల ఆందోళన**

**స్టాఫ్ రిపోర్టర్ (మాదిరి చంటిబాబు)గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 1:** కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఆదిమ జాతి గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చే ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పీఎం జన్ మన్ పథకం అల్లూరి సీతారామరాజు జిల్లాలో అనుకున్న లక్ష్యాలను చేరుకోలేని స్థితిలో నిలిచింది. గిరిజన లబ్ధిదారులు గృహాల నిర్మాణం కోసం ఆసక్తిగా ముందుకు వస్తున్నప్పటికీ,గత రెండు నెలలుగా బిల్లుల మంజూరులో జాప్యం వల్ల వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వర్షాకాలం సమీపిస్తుండటంతో గిరిజన ప్రాంతాలకు నిర్మాణనికి మెటీరియల్ తరలించడం సవాలుగా మారింది.ఇప్పటికే సామాగ్రి తెచ్చి నిర్మాణాలు ప్రారంభించిన లబ్ధిదారులు, అప్పులు చేసి పనులు మొదలుపెట్టిన వారు, బిల్లులు మంజూరు కాకపోవడంతో అప్పుల భారం మోస్తున్నారు. "ఇప్పట్లో బిల్లులు మంజూరు అయితే, వర్షాకాలం మొదలయ్యేలోగా గృహ నిర్మాణాలు పూర్తి చేసే అవకాశం ఉంటుంది.లేదంటే పనులు నిలిచిపోతాయి, వెనక్కి పోతాయి,"అని ఒక లబ్ధిదారి వేదన వ్యక్తం చేశారు. ఈ పథకం ద్వారా గిరిజనుల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం, ఈ జాప్యాన్ని గమనించి తక్షణమే పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని, నిర్మాణ సామగ్రి గ్రామాలకు చేరేందుకు సౌకర్యాలను మెరుగుపర్చాలని లబ్ధిదారులు కోరుతున్నారు. పథక లక్ష్యాలను సమర్థవంతంగా సాధించాలంటే, ఫండింగ్‌లో జరుగుతున్న జాప్యాన్ని తొలగించి,వర్షాకాలం ప్రారంభమయ్యేలోగా చర్యలు తీసుకోవడం అత్యవసరం.

# చౌక ధరల దుకాణం వద్ద నాయకుల చౌకుబారుతనం

## 13 వ వార్డు లో వీధిని పడ్డా కూటమి అంతర్గత విభేదాలు

## తెలుగు మహిళా నాయకురాళ్ల కుమ్ములాటుతో ముక్కున వేలేసుకున్న ప్రజలు



**సమయానికి ముందే మూతపడ్డ రేషన్ షాప్**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం జూన్ 1:** ప్రభుత్వ చౌక ధరల దుకాణం వద్ద టిడిపి మహిళా నాయకు రాళ్ల కుమ్ములాటతో రేషన్ సరుకులు తీసుకోవడానికి వచ్చిన ప్రజలు అవాక్కై ముక్కున వేలేసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికి రేషన్ సరుకులను అందజేసేవారు దీనికి అలవాటు పడ్డ ప్రజలు రేషన్ షాపులుకు వెళ్లి తీసుకునే పరిస్థితిని ఒకరకంగా వ్యతిరేకిస్తున్నారు ఇదిలా ఉండగా రేషన్ షాపులు ద్వారా నిత్యవసర సరుకులు అందజేసే కార్యక్రమాన్ని ఆదివారం ఆరిలోవకాలనీ

ఏ ఎస్ ఆర్ నగర్ లో గల 0387345 రేషన్ షాపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ కార్యక్రమాన్ని ప్రారంభించే సమయంలో టిడిపి నాయకురాలు ఇరువురి మధ్య జరిగిన ఘర్షణ వాతావరణం తారాస్థాయికి చేరింది ఈ విషయమై కార్పొరేటర్ సర్ది చెప్పడానికి ప్రయత్నించినప్పటికీ వినకపోవడంతో రేషన్ షాపు సరుకులు తీసుకునేందుకు వచ్చిన ప్రజలు నాయకుల తీరును తప్పుపట్టారు. ప్రారంభోత్సవానికి రమ్మనిది ఎవరు? ఇలాంటి వాతావరణం కల్పించినది ఎవరు అంటూ తీవ్రస్థాయిలో ప్రజలు మండిపడ్డారు. అసలే ఎండలు షాపు ప్రారంభోత్సవం కార్యక్రమానికి ప్రజలు వచ్చినా నాయకులు వచ్చేవరకు వేచి చూడవలసి వచ్చింది. ఈ హఠాత్పన్నమానికి ప్రజలు అవాక్కై ముక్కున వేలేసుకున్నారు. తూర్పు నియోజకవర్గం 13వ వార్డులో అంతర్గత విభేదాలు కారణంగా అనేక మార్లు పత్రికలలో వార్తలు వచ్చినప్పటికీ నాయకుల తీరులో ఎటువంటి మార్పు రాకపోవడం ప్రజా సంక్షేమాలు ప్రజలకు చేరవేసే కార్యక్రమాలు చేపట్టకుపోగా వారి స్వప్రయోజనాల కోసం అధికారం చలాయిస్తూ, అంతేకాకుండా వార్డులో ప్రజాప్రతినిధుల పేర్లు వాడుకుంటూ పేరొందిన కొందరు నాయకులు అక్రమా ర్జనులకు పాల్పడుతూ తామే నాయకులు అని చెప్పుకుంటూ అవినీతికి పాల్పడుతున్నారు. వీరి ప్రవర్తన పై పలుమార్లు పత్రికలలో ప్రజలలో చర్చలు జరిగినప్పటికీ వీరి ప్రవర్తనను మార్పు లేదు ఆధిపత్యాన్ని అధికారుల్ని అడ్డం పెట్టుకొని అవినీతికి పాల్పడుతున్నారంటూ శాసనసభ్యులకు తెలియజేసినప్పటికీ ప్రయోజనం లేదు. అధికారులను ప్రజలను శాసించే స్థాయికి వీరు ఎదిగారు అంటే ప్రజా ప్రతినిధులు వీరితీరును ఖండించకపోవడమే ఒక కారణంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. వాటికి ఉదాహరణ ఈ రోజు జరిగిన సంఘటన. వీరి ప్రవర్తనతో కూటమి పార్టీకి చెడ్డ పేరు వస్తున్న ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం, ప్రజలు కూడా కూటమినాయకుల తీరును తప్పుపడుతున్నారు ప్రజాప్రతినిధులు గమనించి పార్టీకి చెడ్డ పేరు తీసుకొస్తున్న వారిపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు పార్టీ అభిమానులు కోరుతున్నారు.



# రేషన్ లబ్ధిదారులు నిత్యవసర సరుకులను సద్వినియోగం చేసుకోండి.

- జిసిసి డిఎం వెంకటేష్, తెదేపా నాయకుడు లక్ష్మణరావు.






**చింతపల్లి పెన్ పవర్ జూన్ 1:-** డి ఆర్ డిపోల ద్వారా అందిస్తున్న నిత్యవసర సరుకులు రేషన్ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్ బుక్కా వెంకటేష్, తెదేపా సీనియర్ నాయకుడు చల్లంగి లక్ష్మణరావు లు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డి ఆర్ డిపోల ద్వారా నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని చౌడుపల్లి డి ఆర్ డిపో లో ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకువచ్చిన ఎండియు ల ద్వారా రేషన్ లబ్ధిదారులకు సకాలంలో నిత్యవసర సరుకులు అందని పరిస్థితి ఉండేదని గమనించిన కూటమి ప్రభుత్వం ఆ విధానానికి స్వస్తి పలికి ప్రతి నెల ఒకటవ తేదీ నుండి 15వ తేదీ లోపు డి ఆర్ డిపోల ద్వారా రేషన్ లబ్ధిదారులకు నిత్యవసర సరుకులు అందించేందుకు వెసులుబాటు కల్పించారన్నారు. ఈ విధానం వలన రేషన్ లబ్ధిదారులు తమకు వీలున్న రోజులలో డిఆర్ డిపోలకు వచ్చి నిత్యవసర సరుకులు తీసుకునేందుకు వీలుంటుందన్నారు. 65 ఏళ్ల నిండిన, అదేవిధంగా వికలాంగులు, దీర్ఘకాలిక రోగులకు సేల్స్ మాన్ ల ద్వారా ఇంటికే సరుకులను పంపించే కార్యక్రమం జరుగుతుందని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జీ లలిత, జిసిసి మేనేజర్ సుగునాదం లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు దేపూరు వెంగళయ్య, అరడ వీరబాబు, శెట్టి నాగేశ్వరరావు, మధు, లోచల శాంతారావు, వీఆర్వో పద్మ, వైకాపా నాయకుడు జీ సింహాచలం, స్థానిక సేల్స్ మాన్ కిల్లో అర్జున్, రేషన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఈ నియంతృత్వం పీక్స్... ఫోన్ లోని మెసేజ్ లపైనా కిమ్ పెత్తనం!



**హైదరాబాద్ పెన్ పవర్:** కిమ్ జోంగ్ ఉన్ నియంతృత్వం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కిమ్ అధికారంలో ఉన్న ఉత్తరకొరియాలోని పౌరులకు ప్రపంచంలో ఎవరికీ లేనన్ని, చాలామంది ఊహించనన్ని కండిషన్స్ ఉంటాయి. ఆ పౌరులకు బాహ్య ప్రపంచంలో సంబంధం లేదు! ఈ సమయంలో ఆ దేశంలో ప్రజల ఫోన్ లోని మెసేజ్ లపైనా కిమ్ పెత్తనం చేస్తున్నాడనే విషయం తాజాగా తెరపైకి వచ్చింది.
అవును... నియంతృత్వంలో ఇప్పటికే పీక్స్ ను చూపించేస్తున్న కిమ్.. తాజాగా అంతకు మించి అనే పనికి పూనుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా... ఉత్తర కొరియా ప్రజలు వినియోగించే ఫోన్లపై కూడా కిమ్ సర్కార్ నిఘా వేసినట్లు తెలుస్తోంది. అక్కడ వాడే మొబైల్స్ లో కొన్ని రకాల పదాలు ఆటో కరెక్ట్ అవుతున్నట్లు గుర్తించడంతో ఈ విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. వీటిలో ప్రధానంగా దక్షిణ కొరియాలో వాడే పదాలు ఆటో కరెక్ట్ అవుతున్నట్లు గుర్తించారు. ఇందులో భాగంగా... దక్షిణ కొరియాలో స్నేహితుడిని "ఒప్పా" అని అంటారు. దీనికి పెదన్న అనే అర్థం కూడా ఉంది. కానీ.. ఉత్తర కొరియాలోని ఫోన్లలో ఒప్పా అనే పదం టైప్ చెస్తే అది ఆటోమెటిక్ గా "కాంమ్రేడ్" అని మరిపోతుంది. దీంతో పాటు కీ బోర్డు కీంద ఒక వార్నింగ్ కూడా కనిపిస్తుంది. ఇందులో భాగంగా.. స్నేహిటుడిని, సోదరులను కామ్రేడ్ అని పిలవాలని ఆ వార్నింగ్ సూచిస్తుంది. ఇదే సమయంలో... మెసేజ్ లో దక్షిణ కొరియా అని టైప్ చేస్తే.. అది ఆటోమెటిక్ గా "పప్పేట్ స్టేట్" (కీలుబొమ్మ దేశం) అని కరెక్ట్ అయిపోతుంది. ఈ స్థాయిలో కిమ్ సర్కార్ ఉత్తరకొరియా ప్రజల మెసేజ్ ల పైనా పెత్తనం చేస్తోందని అంటున్నారు. ఇక్కడ మరో షాకింగ్ విషయం ఏమిటంటే... ఫోన్ స్క్రీన్ షాట్లపైనా కిమ్ సర్కార్ నిఘా ఉంచింది! ఇందులో భాగంగా.. ఫోన్లలో ప్రతీ ఐదు నిమిషాలకు ఒకసారి వారి స్క్రీన్ షాట్లు ఓ ఫోల్డర్ లో ఆటోమెటిక్ గా సేవ్ అవుతున్నాయి. అయితే.. ఆ ఫోల్డర్ ని తెరిచే అవకాశం మాత్రం సదరు వినియోగదారుడికి ఉండదు.. ఆ దేశ అధికారులు ఆ ఫోల్డర్ పై యాక్సెస్ ని కలిగి ఉంటారు. సుమారు 649 మంది ఉత్తరకొరియ ఫిరాయింపుదారుల సాక్ష్యాలను కలిగి ఉన్న నివేదిక ప్రకారం.. కిమ్ జోంగ్ ఉన్ నేతృత్వంలోని పాలన పాశ్చాత్య ప్రభావం, బాహ్య ప్రపంచమం గురించిన సమాచారం తెలుసుకోవడం వంటివాటిని అణిచివేస్తుంది. ఇటీవల ఆ అణిచివేతను ముమ్మరం చేసింది. ఈ సమయంలో అధికారుల మొబైల్ ఫోన్లను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తున్నారు. ఇక ఉత్తరకొరియాలో విదేశీ సంస్కృతి ప్రభావాన్ని అరికట్టే ప్రయత్నాల్లో భాగంగా.. ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ పొందిన కె-పాప్, కె-డ్రామాలు, దక్షిణ కొరియా సంగీతం, టెలివిజన్ నాటకాలను కూడా కిమ్ పూర్తిగా నిషేధించారు.

# దేశవ్యాప్తంగా ఎన్ఐఏ ముమ్మర తనిఖీలు.. తెరపైకి కీలక విషయాలు!




**హైదరాబాద్ పెన్ పవర్:** పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్ లోని పాకిస్థాన్ గూఢచర్యానికి సహకరించిన వారి విషయాలు వెలుగులోకి వస్తోన్న సంగతి తెలిసిందే! ఈ క్రమంలో ఇప్పటికే పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.. మరికొందరిని రిమాండ్ కు పంపినట్లు తెలుస్తోంది. ఈ సమయంలో ఎన్ఐఏ ముమ్మర తనిఖీలు చేపట్టింది. అవును... పహల్గాం ఉగ్రదాడి అనంతరం పరిణామాల్లో పాక్ గూఢచర్యానికి సహకరిస్తున్న భారతీయుల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో తాజాగా జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) దేశవ్యాప్తంగా 15 చోట్ల ఏకకాలంలో తనిఖీలు చేపట్టింది. ఈ సమయంలో సుమారు 8 రాష్ట్రాల్లో ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా... ఢిల్లీ, ముంబై, హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్ గఢ్, అస్సాం, పశ్చిమ బెంగాల్ ఉన్నాయి. ఈ క్రమంలో... పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ తో సంబంధాలున్నట్లు అనుమానిస్తున్న వ్యక్తులకు చెందిన ఇళ్లు, ఆఫీసుల్లో ఎన్ఐఏ తనిఖీలు చేస్తోందని అంటున్నారు. ఈ దాడుల్లో పలు ఎలక్ట్రానిక్ పరికరాలను కూడా సీజ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ తనిఖీల్లో పలు ఎలక్ట్రానిక్ పరికరాలతో పాటు కొన్ని ఆర్థిక పత్రాలు ఎన్ఐఏ కి దొరికాయని అంటున్నారు. ఈ సందర్భంగా స్పందించిన అధికారులు... పాకిస్థాన్ నుంచి గూఢచర్యం రాకెట్ నడిపిస్తున్న ఆపరేటివ్ ల సమాచారాన్ని తెలుసుకోవడానికి వీటిని విశ్లేషిస్తామని పేర్కొన్నారు. ఇదే సమయంలో వీరికి గూఢచర్యానికి అవసరమైన ఆర్థిక సహకారాలు అందినట్లు అనుమానిస్తున్నారు! కాగా... ఇప్పటికే యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా, సహ్ దేవ్ సింగ్, సీఆర్పీఎఫ్ ఏఎస్ఐ మోతీరామ్ జాట్, రక్షణ శాఖలోని మెకానికల్ ఇంజినీర్ రవీంద్ర వర్మ, మాజీ మంత్రి పీఏ షాకుర్ ఖాన్, బిజినెస్ మేన్ షాజాద్ సహా పలువురిని దర్యాప్తు బృందాలు అదుపులోకి తీసుకొన్న సంగతి తెలిసిందే!

# 'ఆమెను విడుదల చేయండి'... శర్మిష్ఠ కోసం మోడీకి డచ్ ఎంపీ విజ్ఞప్తి!

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆపరేషన్ సిందూర్ సమయంలో సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టు పెట్టడంతో 22 ఏళ్ల న్యాయ విద్యార్థిని శర్మిష్ఠ పనోలీ ని కోల్ కతా పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం స్పందించారు. మమతా బెనర్జీ సర్కార్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో డచ్ ఎంపీ ఒకరు స్పందించారు. అవును... ఆపరేషన్ సిందూర్ సమయంలో అభ్యంతరకర పోస్టు పెట్టారంటూ శర్మిష్ఠ పనోలీ కోల్ కతా పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఈ విషయంపై డచ్ పార్లమెంట్ సభ్యుడు గీర్ట్ వైల్డర్స్ స్పందించారు. సోషల్ మీడియా పోస్ట్ ఆధారంగా ఆమెను అరెస్ట్ చేయడం సరైన చర్య కాదని అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో కోల్ కతా పోలీసుల చర్య దేశంలోని వాక్ స్వేచ్ఛ హక్కుకు భంగం కలిగించే విధంగా ఉందని చెప్పిన వైల్డర్స్... ఆమెను శిక్షించవద్దని కోరారు. ఈ సందర్భంగా... ఎంతో ధైర్యవంతురాలైన ఆమెను విడుదల చేయాలని అధికారులను ఆదేశించాలంటూ ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. కాగా... ఇదే విషయంపై ఇప్పటికే పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా స్పందించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... ఆపరేషన్ సిందూర్ సమయంలో శర్మిష్ఠ ఓ వీడియో పోస్ట్ చేసిందని.. అయితే తన మాటలు కొంతమందికి బాధ కలిగించేవిగా ఉన్నాయని గ్రహించిన ఆమె దాన్ని తొలగించిందని.. క్షమాపణలు కూడా చెప్పిందని తెలిపారు. ఈ సమయంలో పశ్చిమ బెంగాల్ పోలీసులు వేగంగా స్పందించి ఆమెను ఆదుపులోకి తీసుకున్నారని అన్నారు. కానీ.. సనాతన ధర్మాన్ని అపహాస్యం చేస్తూ కోట్లాది మంది బాధకు కారణమైన అక్కడి నాయకులు, టీఎంసీ ఎంపీల సంగతేమిటి? వారి వ్యాఖ్యలకు క్షమాపణలు ఎక్కడ? వారిని ఎందుకు అరెస్ట్ చేయలేదు? అని పవన్ ప్రశ్నించారు.

# అధికారుల అండదండలతో అక్రమ నిర్మాణం





**పేదలను కొట్టి పెద్దలకు కొమ్ము కాసే అధికారులు**

**పేదల బడ్డీ తొలగించిన అధికారులకు పక్కా నిర్మాణం కనబడలేదా**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూన్ 1:** తూర్పు నియోజకవర్గం 13వ వార్డు దీన దయాలపురం 9వ నంబర్ సచివాలయం ప్రాంతాలలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న నిర్మాణదారులు. ఇలాంటి నిర్మాణాలు ఈ ప్రాంతంలో అనేకం జరుగుతున్న అధికారులు వాటి వైపు కనెత్తి
పొట్టకూటి కోసం నిర్మించుకున్న బడ్డీలను తొలగించేందుకు అత్యుత్సాహం చూపిస్తారు. వీరికొక న్యాయం వారికి ఒక న్యాయం అంటూ ప్రజలు అధికారుల తీరును తప్పుపడుతున్నారు.
భవన నిర్మాణం పై ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు స్పందించకపోవడం నిర్మాణదారునికి కొమ్ముకాస్తున్న టౌన్ ప్లానింగ్. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిర్మాణదారులపై చర్య చేపట్టి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# శ్రీవారి అక్షయపాత్ర ఆధ్వర్యంలో అన్న సమారాధన



**చోడవరం పెన్ పవర్ జూన్ 1,** చోడవరం కోపరేటివ్ కాలనీలో గల ఆపదహార శ్రీనివాస క్షేత్రంలో శ్రీవారి అక్షయపాత్ర ఆధ్వర్యంలో ప్రతి నెల మొదటి ఆదివారం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నారు సుమారు 400 మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వింజమూరు శంకర్, తాడిపనసారెడ్డి వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు భక్తులందరూ ప్రతినెల మొదటి ఆదివారం అన్న సమారాధనలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించవలసినదిగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో జలుమూరి కాశీరాజు, దేవరపల్లి వెంకట అప్పారావు, పందిరి శ్రీను, పప్పు శ్రీను, విసు, పార్థ, లలితా మహిళా మండలి సభ్యులు, శ్రీవారి సేవకులు, టి శ్రీనివాస్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రేషన్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్...



**కురుపాం / పార్వతీపురం , జూన్ 1 :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రేషన్ పంపిణీ కార్యక్రమం చౌక ధరల దుకాణం నుండి పంపిణీని జిల్లాలో ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ కొమరాడ మండలం సివిని గ్రామంలోనూ, పార్వతీపురం పట్టణం గెడ్డవీధిలోనూ పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలసి ఆదివారం రేషన్ సరుకులను లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్ళి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ సరుకులను ఇకపైన చౌక ధరల దుకాణాలు వద్ద పంపిణీ జరుగుతుందన్నారు. ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ సరుకులు లభిస్తాయని చెప్పారు. ప్రజలు తమకు అనుకూలమైన సమయంలో రేషన్ సరుకులను చౌక ధరల దుకాణాలు వద్ద తీసుకోవచ్చని చెప్పారు. వికలాంగులకు, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు
ఇంటి వద్దనే రేషన్ సరుకులను సరఫరా చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శర్మిష్ఠ కోసం పవన్... మమతా బెనర్జీ సర్కార్ పై తీవ్ర విమర్శలు!




ఆపరేషన్ సిందూర్ పై మతతత్వ ఆరోపణలు చేసిన సోషల్ మీడియా పోస్ట్ పై కోల్ కతా పోలీసులు సీరియస్ గా రియాక్ట్ అయిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... న్యాయ విద్యార్థిని శర్మిష్ఠ పనోలిని అరెస్ట్ చేశారు. దీంతో.. ఈ విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీనిపై తాజాగా బీజేపీ మిత్రపక్షం జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. మతపరమైన పోస్ట్ పై శర్మిష్ఠ పనోలిని అరెస్ట్ చేయడానికి కోల్ కతా పోలీసులు తీసుకున్న చర్య రాజకీయంగా పెను దుమారాన్ని రేపింది! ఈ వ్యవహారంపై తాజాగా స్పందించిన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. లౌకికవాదం రెండు వైపులా ఉండాలని నొక్కి చెప్పారు. పహల్గాం ఉగ్రదాడిని ప్రతీకారంగా భారత్ సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో మాట్లాడనందుకు బాలీవుడ్ నటులను లక్ష్యంగా చేసుకుని దుర్భాషలాడుతూ, మతతత్వ పదజాలాన్ని ఉపయోగించారనే ఆరోపణలపై 22 ఏళ్ల న్యాయ విద్యార్థిని శర్మిష్ఠ పనోలిని కోల్ కతా పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆమెపై మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టేలా ఉద్దేశ్యపూర్వకంగా పోస్టులు పెట్టడం, శాంతికి విఘాతం కలిగించే పనులకు పూనుకోవడం వంటి వాటితో సంబంధం ఉన్న బీఎన్ఎస్ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు! అనంతరం ఆమెను కోర్టులో హాజరుపరిచి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. ఈ సందర్భంగా స్పందించిన పవన్... ఆపరేషన్ సిందూర్ సమయంలో, న్యాయ విద్యార్థిని శర్మిష్ఠ తన మాటలతో తీవ్రంగా స్పందించింది, ఆమె మాటలు కొంతమందికి బాధ కలిగించాయి. అయితే.. ఆమె తన తప్పును అంగీకరించి, వీడియోను తొలగించి క్షమాపణలు చెప్పింది. ఇదే సమయంలో.. ఆమెపై పశ్చిమ బెంగాల్ పోలీసులు వేగంగా చర్య తీసుకున్నారు అని అన్నారు. అనంతరం... ఎన్నికైన నాయకులు, టీఎంసీ ఎంపీలు సనాతన ధర్మాన్ని అపహాస్యం చేసినప్పుడు, లక్షలాది మందికి లోతైన బాధను కలిగించిన సంగతి ఏమిటి? మన విశ్వాసాన్ని గాంధ ధర్మ అని పిలిచినప్పుడు ఆ అగ్రహం ఎక్కడ ఉంది? వారి క్షమాపణలు ఎక్కడ? వారి అరెస్ట్ ఎక్కడ? అంటూ పవన్ ప్రశ్నించారు. దైవదూషణను ఎల్లప్పుడు ఖండించాలని అన్నారు. ఈ సందర్భంగా... లైకికవాదం అనేది కొంతమందికి కవచం కాదని, ఇదే సమయంలో మరికొంతమందికి కత్తి కాదని.. అది టూ వే స్ట్రీట్ అయి ఉండాలని తెలిపారు. ఈ సమయంలో పశ్చిమ బెంగాల్ పోలీసులవైపు దేశం చూస్తోందని.. అందరికీ సమన్యాయంగా వ్యవహరించాలని అన్నారు.

# టెస్ట్ సిరీస్ గెలవడానికి ఇదే లక్కీ ఛాన్స్.. ఐదుగురు ఇంగ్లాండ్ ఫాస్ట్ బౌలర్లకు గాయాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియాతో ఐదు టెస్ట్ ల సిరీస్ కు ముందు ఇంగ్లాండ్ జట్టును వరుస గాయాలు వెంటాడుతున్నాయి. సిరీస్ కు మరో 20 రోజుల ముందు ఫాస్ట్ బౌలర్ల గాయాలు ఇంగ్లాండ్ జట్టును ఆందోళన కలిగిస్తున్నాయి. మొత్తం ఐదుగురు ఇంగ్లాండ్ ఫాస్ట్ బౌలర్లు భారత్ తో జరగబోయే టెస్ట్ సిరీస్ కు దూరం కానున్నారు. ఇప్పటికే గాయంతో ఈ మెగా సిరీస్ కు స్టార్ పేసర్ మార్క్ వుడ్, ఓలి స్టోన్ మోకాలి గాయం కారణంగా దూరం కాగా.. తాజాగా ఆ లిస్టులో జోఫ్రా ఆర్చర్, అట్కిన్సన్, జామీ ఓవర్టన్ ఈ లిస్ట్ లో చేరాడు.మోకాలి గాయం కారణంగా స్టోన్ సర్జరీ చేయించుకోవడంతో ఈ ఇంగ్లాండ్ పేసర్ కు 14 వారల రెస్ట్ అవసరమని వైద్యులు సూచించారు. దీంతో ఇండియాతో జరగనున్న సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. నాటింగ్‌హామ్‌షైర్ ప్రీ-సీజన్ పర్యటనలో స్టోన్ కుడి మోకాలికి గాయం అయింది. ఆ తర్వాత స్కానింగ్ లు నిర్వహించగా.. అతనికి సర్జరీ అవసరమని డాక్టర్లు సూచించారు. ఇంగ్లాండ్ వేదికగా 2024లో శ్రీలంకతో రెండు టెస్టుల్లో స్టోన్ ఏడు వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్ తర్వాత ఆర్చర్ కు గాయం తిరగబెట్టింది. వెస్టిండీస్‌తో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు ముందు ఆర్చర్.. కుడి చేతి బొటన వేలి గాయంతో ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. దీంతో ఆర్చర్ ప్లేస్‌లో ల్యూక్ వుడ్‌ను టీమ్‌లోకి తీసుకున్నారు. రాబోయే వారం రోజుల్లో పేసర్ గాయాన్ని అంచనా వేసి తిరిగి జట్టులోకి ఎప్పుడు వస్తాడనే అంశంపై ఈసీబీ క్లారిటీ ఇవ్వనుంది. భారత్ తో జరగబోయే టెస్ట్ సిరీస్ సమయానికి ఆర్చర్ కోలుకోవడం అనుమానం గానే ఉంది. ఇంగ్లాండ్ రైజింగ్ ఫాస్ట్ బౌలర్ గస్ అట్కిన్సన్ తొడ కండరాల నొప్పి కారణంగా వెస్టిండీస్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. జింబాబ్వేతో జరిగిన ఏకైక టెస్ట్ సందర్భంగా అతనికి గాయం అయింది. టీమిండియాతో జరగబోయే టెస్ట్ సిరీస్ కు అట్కిన్సన్ ఫిట్ గా ఉంటాడా లేదా అనే విషయంలో స్పష్టత లేదు. ఇంగ్లాండ్ మరో ఫాస్ట్ బౌలర్ జామీ ఓవర్టన్ వెస్టిండీస్ తో జరిగిన తొలి వన్డేలో చేతి వేలి గాయం కారణంగా సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. ఓవర్టన్ రెండో బంతికే క్యాచ్ పట్టే క్రమంలో గాయపడ్డాడు. దీంతో ఈ 31 ఏళ్ల పేసర్ నొప్పితో డ్రెస్సింగ్ రూమ్‌కు పరిగెత్తాడు.

# ఫైనల్ కోసం అహ్మదాబాద్ చేరుకున్న బెంగళూరు జట్టు.. స్టార్ ప్లేయర్ ఫుల్ ఫిట్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 ఫైనల్ కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఆదివారం (జూన్ 1) అహ్మదాబాద్ లో అడుగుపెట్టింది. మూడు గంటల పాటు ప్రాక్టీస్ చేసినట్టు సమాచారం. ఐపీఎల్ 2025 ఫైనల్ మంగళవారం (జూన్ 3) జరగనుంది. అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో ఫైనల్ జరుగుతుంది. క్వాలిఫయర్ - 1లో పంజాబ్ కింగ్స్‌ను చిత్తు చేసి దర్జాగా ఐపీఎల్ ఫైనల్ చేరిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) తొలి టైటిల్ వేటలో తనకు సవాల్ విసరబోయే ప్రత్యర్థి కోసం ఎదురు చూస్తోంది. ఐపీఎల్ 2025 లో ఆదివారం (జూన్ 1) ముంబై ఇండియన్స్, పంజాబ్ కింగ్స్ మధ్య క్వాలిఫయర్ 2 జరగనుంది. ఈ మ్యాచ్ లో గెలిచిన జట్టు ఫైనల్లో ఆర్సీబీ జట్టుతో తలపడుతుంది. అహ్మదాబాద్ వేదికగా నరేంద్ర మోడీ స్టేడియం ఈ మ్యాచ్ కు ఆతిధ్యమివ్వనుంది. తొలిసారి ఐపీఎల్ టైటిల్ సాధించటానికి అడుగు దూరంలో ఉన్న బెంగళూరు జట్టు ఈ సారి ఫైనల్లో ఎలాగైనా గెలవాలనే గట్టి పట్టుదలతో ఉంది. 2009, 2011, 2106 లో ఫైనల్ వరకు వచ్చిన ఆర్సీబీ మూడు సార్లు ఓడిపోయి రన్నరప్ తో సరి పెట్టుకుంది. గాయం కారణంగా చివరి రెండు మ్యాచ్ లకు దూరమైన టిమ్ డేవిడ్ పూర్తి ఫిట్ నెస్ తో ఉన్నట్టు సమాచారం. ఫైనల్లో డేవిడ్ లివింగ్ స్టోన్ స్థానంలో ఆడనున్నాడు. ఈ ఒక్క మార్పు మినహాయిస్తే ఆర్సీబీ తుది జట్టులో ఎలాంటి మార్పులు చేసే అవకాశం కనిపించడం లేదు. ప్రస్తుతం జట్టులోని ఆటగాళ్లందరూ సూపర్ ఫామ్ లో ఉన్నారు. కెప్టెన్ రజత్ పటిదార్ ఫామ్ లోకి వస్తే బెంగళూరు జట్టుకు తిరుగుండదు. బౌలింగ్ లో అత్యంత దుర్భేద్యంగా కనిపిస్తుంది. భువనేశ్వర్, హేజల్ వుడ్, సుయాష్ శర్మ, యష్ దయాల్ ఫైనల్ లో సత్తా చాటడానికి సిద్ధంగా ఉన్నారు.

# కోహ్లీ '18' నెంబర్ జెర్సీ ధరించిన ముఖేష్.. బీసీసీఐపై నెటిజన్స్ ఆగ్రహం




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా ఫాస్ట్ బౌలర్ ముఖేష్ కుమార్ కోహ్లీ '18' నెంబర్ జెర్సీ వేసుకోవడం చర్చనీయాంశమైంది. కాంటర్బరీలో ఇండియా ఏ, ఇంగ్లాండ్ లయన్స్ జట్ల మధ్య మధ్య జరుగుతున్న తొలి అనధికారిక టెస్ట్ మ్యాచ్ సందర్భంగా ముఖేష్ 18వ నంబర్ జెర్సీ ధరించి మైదానంలోకి నడుచుకుంటూ వచ్చాడు. ముఖేష్ చేసి పని అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. రెండో రోజు ఆటలో భాగంగా ఈ సంఘటన చోటు చేసుకుంది. కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత ఈ టీమిండియా పేసర్ 18 నెంబర్ జెర్సీ వేసుకోవడం ఫ్యాన్స్ కు నచ్చలేదు. విరాట్ కోహ్లీ ఇటీవల టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత, అతని జెర్సీని ఎవరు వేసుకోవడానికి వీలు లేదని బీసీసీఐని నెటిజన్స్ డిమాండ్ చేస్తున్నారు. కొంతమంది ఎమోషనల్ కాగా.. మరికొందరు ఆగ్రహానికి గురయ్యారు. అభిమానులకు జెర్సీ నంబర్ 18 ఒక ఎమోషన్. అది వేరే వారు ధరిస్తే జీర్ణించుకోలేరు. ఈ జెర్సీ కోహ్లీ పోరాట స్ఫూర్తి, దూకుడు మనస్తత్వం, గొప్పతనం, లాంటి లక్షణాలను సూచిస్తుంది. ముఖేష్ 18వ నంబర్ జెర్సీ ధరించి ఉన్న ఫోటోలు వైరల్ కావడంతో అభిమానులు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సుదీర్ఘ ఫార్మాట్ కు విరాట్ చేసిన అపారమైన కృషికి గాను టెస్ట్ క్రికెట్ నుంచి విరాట్ కోహ్లీ జెర్సీ నంబర్ 18కు రిటైర్ ఇవ్వాలని ఫ్యాన్స్ బీసీసీఐని బీసీసీఐని డిమాండ్ చేశారు. ప్రస్తుతానికి విరాట్ కోహ్లీ జెర్సీ నంబర్‌ను రిటైర్ చేస్తారా లేదా.. అదేవిధంగా ఇతర ఆటగాళ్లు టెస్టులలో 18 జెర్సీని ధరించడానికి అనుమతిస్తారా అనే దానిపై బీసీసీఐ ఇంకా ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఇదిలా ఉంటే భారత క్రికెట్ కు చేసిన కృషికి నివాళిగా బీసీసీఐ గతంలో సచిన్ టెండూల్కర్, మహేంద్ర సింగ్ ధోని జెర్సీ నంబర్లు 10, 7 లను రిటైర్ చేసింది. ఇక ఈ మ్యాచ్ లో ముఖేష్ 9 ఓవర్లు వేసి వికెట్ తీయకుండా 48 పరుగులు ఇచ్చాడు.

# ఆంధ్రా కింగ్ తో రఫ్ఫాడించే ప్లాన్..?

ఉస్తాద్ రామ్ మహేష్ కాంబినేషన్ లో వస్తున్న ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా రిలీజ్ కు రెడీ అవుతుంది. ఈమధ్యనే వచ్చిన టీజర్ ఇంప్రెస్ చేయగా రామ్ ఎనర్జీ సినిమాతో పక్కా సూపర్ హిట్ కొట్టేస్తాం అన్నట్టుగా ఉంది. రామ్ డబుల్ ఇస్మార్ట్ తర్వాత పూర్తిగా చేంజ్ ఓవర్ అయ్యి చేస్తున్న సినిమా ఆంధ్రా కింగ్ తాలూకా. టైటిల్ కూడా బాగా బజ్ క్రియేట్ అయ్యేలా చేసింది. ఈ సినిమాలో హీరోయిన్ గా భాగ్య శ్రీ బోర్స్ నటిస్తుంది. ఒక్క హిట్టు కూడా పడకుండానే భాగ్య శ్రీకి అప్పుడే సూపర్ ఫ్యాన్ బేస్ ఏర్పడింది.

రామ్, భాగ్య శ్రీ లవ్ స్టోరీ ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలోనే హైలెట్ అయ్యే అంశాల్లో ఒకటని అంటున్నారు. భాగ్య శ్రీ కూడా ఈ సినిమా మీద చాలా హోప్స్ పెట్టుకుంది. ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో కన్నడ స్టార్ ఉపేంద్ర కూడా నటిస్తున్నాడు. తెలుగులో ఉపేంద్ర నటించే సినిమాలకు ప్రత్యేకమైన క్రేజ్ ఉంటుంది. ఆయన ఎలాంటి సినిమా చేసిన ఆడియన్స్ లో ఒక ఇంట్రెస్ట్ క్రియేట్ అవుతుంది.

ఉపేంద్ర తెలుగులో సన్నా సత్యమూర్తి తర్వాత చేస్తున్న సినిమా ఈ ఆంధ్రా కింగ్ తాలూకా. ఐతే ఈ సినిమాలో హీరో క్యారెక్టర్ అదిరిపోయేలా వచ్చిందని టాక్. సినిమా తప్పకుండా రఫ్ఫాడించేలా ఉంటుందని అంటున్నారు. రామ్ ఫ్యాన్స్ కోరుకునే ఎనర్జిటిక్ హిట్ బొమ్మగా ఆంధ్రా కింగ్ తాలూకా అవుతుందని అంటున్నారు. యూత్ ఫుల్ స్టోరీ విత్ లవ్ మిక్స్ చేసి యాక్షన్ ని కూడా దట్టించి వదులుతున్నారట.సో మహేష్ పి ఈసారి రామ్ ఫ్యాన్స్ కి ఫుల్ మీల్స్ పెట్టేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తుంది. రామ్ కూడా ఈ సినిమా అవుట్ పుట్ మీద సూపర్ హ్యాపీగా ఉన్నట్టు తెలుస్తుంది. రాం ఈ సినిమా కోసం పూర్తిస్థాయి మేకోవర్ అయ్యాడు. యంగ్ లుక్ లో రామ్ పదేళ్లు వెనక్కి వెళ్లాడని చెబితే అతిశయోక్తి కాదన్నట్టుగా ఉంటుందట. మరి రామ్ ఆంధ్రా కింగ్ తాలూకా ఆంధ్రా తెలంగాణా ప్రేక్షకులను ఏమేరకు మెప్పిస్తుందో చూడాలి. రామ్ లాంటి ఎనర్జీ ఉన్న హీరోకి హిట్లు పడితేనే ఇంకా మంచి మంచి స్టోరీస్ చేసే ఛాన్స్ ఉంటుంది. ఆంధ్రా కింగ్ రామ్ కి కొత్త జోష్ ఇస్తుందని ఫ్యాన్స్ నమ్ముతున్నారు.

నుష్రత్ భరుచ్చా నెయిల్స్ డెనిమ్ లుక్







లేటెస్ట్ చీర ఫోటోలలో అనసూయ చాలా అందంగా ఉంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com